RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:22 FRIDAY ,JUNE 19,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :22 శుక్రవారం, జూన్ 19, 2026, పేజీలు : 20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ప్రభుత్వ భూములు కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఎవరైనా ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కబ్జాల తో ప్రజలకు సమస్యలు రాకూడదనే హైడ్రా తీసుకువచ్చామని ప్రస్తావించారు. హైడ్రా ను ఒక భూతంలా కొందరు చూపెడుతున్నారని ధ్వజ మెత్తారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని.. కబ్జా దారుల భరతం పడుతుందని స్పష్టం చేశారు. గుర్రంగూడ ఎకో పార్క్‌ను కబ్జా చేయాలని కొంతమంది చూశారని ఫైర్ అయ్యారు. వనస్థలిపురంలో దేవుడి భూములనూ కూడా కబ్జా పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

- మిగతా2లో



## కేబినెట్‌లో కీలక నిర్ణయాలు.. వెల్లడించిన మంత్రి ఉత్తమ్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిపారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2లో



## జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్.. ఆర్టీసీ ఉద్యోగులకు పొన్నం ప్రభాకర్ శుభవార్త

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. ఆర్టీసీ సమ్మెలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఆదేశాలు జారీ చేశారు. - మిగతా2లో

## నేను జైల్లో ఉన్నప్పుడు.. బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేయాలనుకున్నారు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ రాజకీయాల్లో మరో సారి ప్రకంపనలు మొదల య్యాయి .ఇటీవల బీఆర్ఎస్‌తో తెగదెంపులు చేసుకుని, సొంతంగా తెలంగాణ రక్షణ సేన పేరుతో పార్టీని ఏర్పాటు చేసిన కల్వకుంట్ల కవిత.. గులాబీ బాస్‌ల పై సంచలన ఆరోపణలు చేశారు. ఒక ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె - మిగతా2లో



## ఆధ్యాత్మిక, మహిమాన్విత, అమ్మవార్ల దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయ షోడశ (16వ) వార్షికోత్సవం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కరీంనగర్ జిల్లాలో అత్యంత ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతు, కరీంనగర్ ప్రజల ఆరాధ్య దైవం, మహిమాన్విత శక్తి స్వరూపులైన శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహా సరస్వతి అమ్మవార్లతో కొలువుదీరి భక్తుల పాలిట - మిగతా2లో



## రైతు బీమా ఎగ్గొట్టే కుట్ర.. 7,600 మృతుల కుటుంబాలకు బీమా డబ్బులు రాలేదు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ లో రైతు సమస్యలను అధికార కాంగ్రెస్ పార్టీ పట్టించు కోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతు బీమా పథకాన్ని ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కనుమరుగు చేయాలని చూస్తే...



## దొర గారి మెప్పు కోసమే కొప్పుల, ఆర్ ఎస్ పీ ఆరాటం.



2

- దోచుకోవడం బీఆర్ఎస్ పార్టీకి పెటెంట్ హక్కు
- కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు జీవన్ రెడ్డి వాట ఎంతో చెప్పాలి
- రాష్ట్రసంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## ఈ-కేబినెట్ విధానానికి తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

- ప్రస్తుతం ఉత్తరాఖండ్ లో అమలులో ఉన్న ఈ-కేబినెట్ విధానం
- ఈ విధానం కోసం రూ. 2 కోట్ల వ్యయంతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్న వైనం
- ట్యాబ్‌లు, కంప్యూటర్ల ద్వారా ఎజెండాలు, ఫైల్స్ పరిశీలించే వెసులుబాటు



2

## న్యాయమూర్తుల నియామకాలు.. తెర పైకి మళ్లీ స్థానికత అంశం




## నీట్ రీ-ఎగ్జామ్ విద్యార్థులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్




## బీబీ ఒకసారి ఆలోచించండి.. మీకు కావాల్సినదే దక్కింది



12

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



# ప్రభుత్వ భూములు కబ్జా చేయాలని చూస్తే కఠిన చర్యలు..

-మొదటిపేజీ తరువాయి

గురువారం గుర్రంగూడ ఎకో పార్క్‌లో వన మహోత్సవం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. హరిత నిధి ద్వారా నాగలింగం మొక్కను ముఖ్యమంత్రి నాటారు. రోబోటిక్ ఏనుగును ఆవిష్కరించారు. ఈ క్రమంలో గుర్రంగూడ ఎకో పార్క్ నమూనాను అటవీ అధికారులు.. సీఎంకి వివరించారు. ఎకో పార్క్‌లో రూ.35.50 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్‌లో రూ.17.84 కోట్లతో అభివృద్ధి పనులని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 2018లో కొందరి కుట్ర వల్ల కొడంగల్‌లో ఓడిపోయానని చెప్పుకొచ్చారు. ఇక తాను ఏమీ చేయలేనని కొందరు భావించారని అన్నారు. మల్కాజ్‌గిరి ప్రజలు తనను ఎంపీగా గెలిపించారని తెలిపారు.

**నన్ను ఓడించాలని కొందరు కుట్రలు పన్నారు..**

ప్రశ్నించే గొంతు ఉండాలని నాడు ఎంపీగా తనను గెలిపించారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. తనను ఓడించాలని కొందరు ఎన్నో కుట్రలు పన్నారని ధ్వజమెత్తారు. ఇక్కడి ప్రజల అభిమానమే తనను ముఖ్యమంత్రిగా నిలబెట్టిందని వివరించారు. ఎల్బీనగర్ ప్రజలు తనకు 30 వేలకుపైగా ఓట్ల మెజారిటీ ఇచ్చారని అన్నారు. తన సొంతూరు కొండారెడ్డిపల్లి లాంటిదే తనకు ఎల్బీనగర్ అని అభివర్ణించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎల్బీనగర్ అభివృద్ధిని పట్టించుకోలేదని మండిపడ్డారు. సీఎంగా ఎల్బీనగర్ సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని మాటిచ్చారు. రంగారెడ్డి జిల్లాకు అన్నివిధాలా అండగా నిలుస్తున్నామని స్పష్టం చేశారు. కోహెడలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మించామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**ఫ్యూచర్ లేనివాళ్లు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటున్నారు..**

కాలుష్య కోరల్లో చిక్కుకుని ఢిల్లీ ప్రజలు బాధపడుతున్నారని సీఎం వ్యాఖ్యానించారు. మన హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రావొద్దనే మొక్కల పెంపకాన్ని ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. మూసీ పునరుజ్జీవం చేస్తామంటే కొందరు అడ్డుపడుతున్నారని ఆగ్రహించారు. మూసీ ఒడ్డున నివసిస్తున్న ప్రజలను తరలించి.. అభివృద్ధి చేస్తామంటే కొందరు మోకాలడ్డుతున్నారని మండిపడ్డారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీకి ప్రణాళికలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ కడతామంటే మళ్లీ ఫార్మా కంపెనీలు తెస్తామంటున్నారని చెప్పుకొచ్చారు. ఫ్యూచర్ లేనివాళ్లు ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామంటున్నారని దుయ్యబట్టారు. ముందు సిద్దిపేట గెలిచిరండి.. ఆ తర్వాత రద్దుపై మాట్లాడదామని హితవు పలికారు. 60 శాతం గ్రీనరీ పెంచుతామంటే చీ+ులో కేసులు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నీట్ రీ-ఎగ్జామ్ విద్యార్థులకు తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

-మొదటిపేజీ తరువాయి

ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కమిటీ చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వంటి నగరాల్లోని పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రయాణ ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి ఉచిత ప్రయాణానికి ఆదేశాలు జారీ చేశారని మంత్రి వివరించారు. ఇటీవల నీట్ పరీక్షలో చోటుచేసుకున్న అవకతవకల నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) రీ-ఎగ్జామ్‌ను నిర్వహిస్తోంది. ఈ తరుణంలో విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సైతం ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో నీట్ అభ్యర్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. పంజాబ్, ఢిల్లీ, హర్యానా, ఒడిశా వంటి ఇతర రాష్ట్రాలు కూడా విద్యార్థుల కోసం ఇలాంటి ఏర్పాట్లు చేశాయి. ప్రభుత్వ నిర్ణయంతో వేలాది మంది విద్యార్థులకు ప్రయాణ ఖర్చులు తగ్గడమే కాకుండా, ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షా కేంద్రాలకు చేరుకునే వీలు కలుగుతుంది.

# దొర గారి మెప్పు కోసమే కొప్పుల, ఆర్ ఎస్ పీ ఆరాటం.

-మొదటిపేజీ తరువాయి

హరీష్ రావు దొర గారి మెప్పు పొందడానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శిగా ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో దొరలు అవమానించి నప్పుడు కొప్పుల ఈశ్వర్ కు సాటి దళితుడిగా అండగా నిలిచానని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. దోచుకోవడం దాచుకోవడం బీఆర్ఎస్ పార్టీకి పెటెంట్ హక్కు అని, కాంగ్రెస్ పార్టీలో ఉన్న సమయంలో జీవన్ రెడ్డికి వచ్చిన వడ్ల కమీషన్ ఎంతో చెప్పాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ఏడాది క్రితం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా తాను బాధ్యతలు తీసుకున్నానని మంత్రి అడ్లూరి అన్నారు. గత ప్రభుత్వంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పని చేశారని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల పాఠశాల కార్యదర్శిగా పని చేశారని ఏడాది కాలంగా ఎందుకు ఆయా శాఖలపై మాట్లాడలేదని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు. సంక్షేమ శాఖలో రూ. 2వేల కోట్ల అవినీతి జరిగిందని హరీష్ రావు ఆరోపిస్తే ఆశాఖ మంత్రిగా జవాబు చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందని మంత్రి అడ్లూరి అన్నారు. సంక్షేమ శాఖకు సంబంధించి విద్యార్థులకు కావాల్సిన వస్తువుల కొనుగోలుకు రూ. 683 కోట్లతో టెండర్లు పిలిచామని, రూ. 500 కోట్లతో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం టెండర్ల ఖరారు చేశామని మంత్రి అడ్లూరి తెలిపారు. మొత్తం రూ. 1183 కోట్లకు టెండర్లు పిలిస్తే మాజీ మంత్రి హరీష్ రావు రూ. 2వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపిస్తే ఆశాఖ మంత్రిగా జవాబు చెప్పానని మంత్రి అడ్లూరి అన్నారు. తాను జవాబు చెప్పితే దొరగారి మెప్పు కోసం కొప్పుల ఈశ్వర్ ఖాబ్దార్ అని మాట్లాడుతున్నారని మంత్రి అడ్లూరి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొప్పుల ఈశ్వర్ కు అవమానం జరిగితే తాను సాటి దళితుడిగా ఆరోజు ప్రతిపక్షంలో ఉండి అండగా నిలిచానని మంత్రి అడ్లూరి అన్నారు. 2018 ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్ ఏలా గెలిచాడో తెలంగాణ ప్రజలందరికి తెలుసని అన్నారు. కొప్పుల మంత్రిగా ఉన్న సమయంలో ఈవీఎంలు భద్రపరిచిన స్టాంగ్ రూం తాళం పోతే ఎక్కడ పోయిందని అడిగితే మంత్రి ఉన్న కొప్పుల ఈశ్వర్ సమాధానం చెప్పాలేదని మంత్రి అడ్లూరి అన్నారు. కొప్పులపై తాను 2009లో పోటీ చేస్తే కేవలం1165ఓట్ల తేడాతో ఓడిపోయానని, 2014లో 16వేల మోజార్టీతో ఓడిపోయానని, తెలంగాణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పోటీ చేసిన సమయంలో రాష్ట్రంలో ఎవ్వరికి డిపాజిట్ రాలేదని తనకు మాత్రమే డిపాజిట్ వచ్చిందని మంత్రి అడ్లూరి గుర్తు చేశారు. ధర్మపురి ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన కొప్పుల ఈశ్వర్ నియోజకవర్గానికి ఏమీ చేయలేదని మంత్రి అడ్లూరి అన్నారు. ధర్మపురికి డిగ్రీ కళాశాల, రెవెన్యూ డివిజన్, ఆర్టీసీ బస్సు డిపో ఏమీ తీసుకురాకపోవడంతోనే 2023 ఎన్నికల్లో ఈశ్వర్ కు ప్రజలు బుద్ధి చెప్పారని మంత్రి అడ్లూరి అన్నారు. 2024 పార్లమెంట్ఎన్నికల్లో సైతం ధర్మపురి నియోజకవర్గ ఓటర్లు కొప్పులకు ఓట్లే వేయలేదని మంత్రి అడ్లూరి తెలిపారు. దోచుకోవడం దాచుకోవడం బీఆర్ఎస్ పార్టీకి పెటెంట్ హక్కు అని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గతంలో సంక్షేమ శాఖ మంత్రిగాఉన్న కొప్పుల, గురుకుల కార్యదర్శిగా ఉన్న ప్రవీణ్ కుమార్ కలిసి దోచుకున్నారు కనుక ఇప్పుడు ఇలా మాట్లాడుతున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పారదర్శకంగా పని చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.జీవన్ రెడ్డి వాటాఎంతో చెప్పాలి..కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి వడ్ల కొనుగోలులో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్నారని, జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సీజన్లలో వడ్లు కొనుగోలు చేసిందని, మరి అప్పుడు జీవన్ రెడ్డికి ఎంత కమీషన్ వచ్చిందో చెప్పాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.

# రైతు బీమా ఎగ్గొట్టే కుట్ర.. 7,600 మృతుల కుటుంబాలకు బీమా డబ్బులు రాలేదు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో వివిధ కారణాలతో దాదాపు 7,600 మంది రైతులు మరణిస్తే... వారికి అందాల్సిన రైతు బీమా డబ్బులు ఇప్పటివరకు రాలేదని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎల్ఐసీకి ఇన్స్యూరెన్స్ ప్రీమియం సకాలంలో చెల్లించక పోవడం వల్లే ఈ క్లెయిమ్స్ ఆగిపోయాయనే వార్తలు వస్తున్నాయన్నారు. ఇది కేసీఆర్ తీసుకొచ్చిన పథకం కాబట్టే... దీనిని ఎలాగైనా మూలనపడేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. చేతనైతే కొత్త పథకాలు తేవాలి తప్ప, ఉన్న పథకాలను చెడగొట్టవద్దని హితవు పలికారు. మొత్తం 33 రకాల వడ్లు ఉంటే.. ప్రభుత్వం కేవలం 7 రకాల వడ్లను మాత్రమే బోనస్‌కు గుర్తిస్తోందన్నారు. అయితే ఈ 7 రకాల వడ్లు సాగు చేస్తే ఎకరానికి కేవలం 20 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తుందని, అదే మిగతా 26 రకాల వడ్లు వేస్తే ఎకరానికి ఏకంగా 30 క్వింటాళ్ల పంట పండుతుందని చెప్పారు. ప్రభుత్వం చెప్పిన ఆ 7 రకాల వడ్లు పండించడం వల్ల రైతులు ఎకరానికి 10 క్వింటాళ్ల దిగుబడి నష్టపోతారని... అంటే ఒక్కో రైతు ఎకరానికి దాదాపు రూ. 24 వేల ఆదాయం కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.

## ఆధ్యాత్మిక, మహిమాన్విత, అమ్మవార్ల దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయ షోడశ (16వ) వార్షికోత్సవం

-మొదటిపేజీ తరువాయి

కరీంనగర్ జిల్లాలో అత్యంత ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతు, కరీంనగర్ ప్రజల ఆరాధ్య దైవం, మహిమాన్విత శక్తి స్వరూపులైన శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లతో కొలువుదీరి భక్తుల పాలిట కొంగుబంగారంగా మారిన దివ్య పుణ్యక్షేత్రం "శ్రీ మహాశక్తి దేవాలయ" షోడశ (16వ) వార్షికోత్సవ వేడుకలకు సిద్ధమైంది. నేడు జరగనున్న వార్షికోత్సవ వేడుకల కోసం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో అత్యంత వైభవంగా వేడుకలను, ప్రత్యేక పూజా కార్యక్రమాలను శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి దివ్య ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. వార్షికోత్సవ వేడుకలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరుకానున్నారు. వార్షికోత్సవం రోజైన నేడు ఆలయంలో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక విశేష పూజలు, అర్చనలు, హోమాలు నిర్వహించనున్నారు. ఉదయం 4:30 నిమిషాలకు జగద్గురువుల కరకమలములచే శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి, శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు, అనంతనాగేంద్ర స్వామి వారికి అత్యంత వైభవంగా అభిషేక పూజలు , ఉదయం 8:00 గంటలకు స్వస్తి పుణ్యాహవాచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతోభద్ర మండల పూజలతో పాటు లోకకల్యాణార్థం లక్ష్మీగణపతి హోమము, రుద్ర సహిత చండీ హోమము, పూర్ణాహుతి, మంత్రపుష్పం అనంతరం జగద్గురువుల అనుగ్రహ భాషణం (ఆశీర్వచనం), తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం ఉంటుంది ఒకే దేవాలయ ప్రాంగణంలో అత్యంత శక్తివంతమైన ముగ్గురు అమ్మవార్లు త్రిశక్తి రూపంలో భక్తులకు దర్శనమిచ్చే అరుదైన పుణ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం.శ్రీ మహాదుర్గ భక్తులకు రక్షణను, ధైర్యాన్ని ప్రసాదించే శక్తి స్వరూపిణి.

## నేను జైల్లో ఉన్నప్పుడు.. బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేయాలనుకున్నారు

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాజకీయాల్లో మరో సారి ప్రకంపనలు మొదల య్యాయి .ఇటీవల బీఆర్ఎస్‌తో తెగదెంపులు చేసుకుని, సొంతంగా తెలంగాణ రక్షణ సేన పేరుతో పార్టీని ఏర్పాటు చేసిన కల్వకుంట్ల కవిత.. గులాబీ బాస్‌ల పై సంచలన ఆరోపణలు చేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్ అనే పార్టీ మనుగడలో ఉందంటే దానికి కారణం తానేనని స్పష్టం చేశారు. తాను ఢిల్లీ లిక్కర్ కేసులో జైల్లో ఉన్న సమయంలో.. బీఆర్ఎస్ పార్టీని తీసుకెళ్లి బీజేపీలో విలీనం చేయాలనే ప్రతిపాదనతో కొంతమంది నేతలు తన వద్దకు వచ్చారని కవిత వెల్లడించారు. ఆ ప్రతిపాదన వినగానే తాను తీవ్రంగా వ్యతిరేకించానని, విలీనానికి అస్సలు ఒప్పుకోకుండా స్ట్రాంగ్‌గా నిలబడ్డానని కవిత చెప్పారు. "నేనేం తప్పు చేయలేదు.. ఏదో ఒకరోజు బెయిల్‌పై కచ్చితంగా బయటకు వస్తాను, అంతవరకు పార్టీని వేరే పార్టీకి త్యాగం చేయవద్దని వారితో చెప్పాను. పార్టీ మనుగడ కోసం జైల్లో నా ప్రాణాలను సైతం త్యాగం చేయడానికి సిద్ధపడ్డాను" అని కవిత వివరించారు. ఇవాళ జైలు నుంచి బయటకు వచ్చాక కొందరు బీఆర్ఎస్ నేతలు టీవీల్లో కూర్చుని ఏది పడితే అది మాట్లాడుతున్నారని కవిత మండిపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి తానే కారణమంటూ వస్తున్న ఆరోపణలను ఆమె పూర్తిగా ఖండించారు.

## కేబినెట్‌లో కీలక నిర్ణయాలు.. వెల్లడించిన మంత్రి ఉత్తమ్

-మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్ల సమావేశంలో వివరించారు. ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు మంత్రి ఉత్తమ్. మార్కెట్లో వాటికి ఉన్న డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మన రాష్ట్రం నుంచి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడంపై ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తమైందని పేర్కొన్నారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశామని తెలిపారు. కేంద్రం కనీస మద్దతు ధర ఇచ్చి కొనే ధాన్యాన్ని మాత్రమే తెలంగాణ కొనాలని నిర్ణయించామన్నారు. ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై పలుమార్లు కేంద్రానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలు రాశారని గుర్తు చేశారు. త్వరలో ఢిల్లీకి వెళ్లి ఆయా అంశాలను కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించామన్నారు. రామగుండంలో తయారయ్యే యూరియాలో అత్యధిక శాతాన్ని తెలంగాణకే కేటాయించాలని కేంద్రానికి స్పష్టం చేశారు. అలాగే హైదరాబాద్ మెట్రో విస్తరణకు కూడా సహకరించాలని కేంద్రాన్ని కోరారు. అందుకు మెట్రో రెండో దశకు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఐఆర్ఎఫ్‌సీ నుంచి రావాల్సిన రుణాన్ని వెంటనే విడుదల చేయించాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి అడ్డంకులు లేకుండా ప్రాజెక్టుల అనుమతులు ఇప్పించడానికి కలిసి రావాలని బీజేపీ ఎంపీలకు ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ పిలుపునిచ్చారు. ఇకపై డిజిటల్ క్యాబినెట్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన జరిగే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## జులై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్.. ఆర్టీసీ ఉద్యోగులకు పొన్నం ప్రభాకర్ శుభవార్త

-మొదటిపేజీ తరువాయి

టీజీఎస్ ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్, పెద్దపల్లి బస్ డిపో పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వేములవాడ, కథలాపూర్ బస్ స్టేషన్లకు త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. హుజూర్‌నగర్, కోదాడ, నాగర్‌కర్నూల్ బస్ స్టేషన్లకు కూడా మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ములుగు బస్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహాలక్ష్మీ పథకంపై ప్రత్యేక అధ్యయనం చేయాలని సూచించారు. మహిళా సంఘాలకు చెందిన 553 బస్సుల పనితీరుపై మంత్రి నివేదిక కోరారు. రాష్ట్రంలో 1,050 ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. ఆర్టీసీ వద్ద 10,173 బస్సులు.. 38,128 మంది ఉద్యోగులు ఉన్నారని, రోజుకు 61 లక్షల మంది ప్రయాణికులు టీజీఎస్ఆర్టీసీ సేవలు పొందుతున్నట్లు తెలిపారు. పెండింగ్ కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను పొన్నం ఆదేశించారు. తొలగించిన ఉద్యోగుల్లో 244 మందికి ఇప్పటికే విధుల్లోకి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగి శంకర్ కుటుంబానికి రూ.1 కోటి చెక్కును ఆర్టీసీ అందజేయనున్నట్లు తెలిపారు. శంకర్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు చెప్పారు. దక్షిణ భారత రవాణా శాఖ మంత్రులతో త్వరలో ప్రత్యేక సమావేశం జరగనుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ఈ-కేబినెట్ విధానానికి తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. క్యాబినెట్ సమావేశాలను డిజిటల్ విధానంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రతిపాదనకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విధానం అమలు కోసం రూ. 2 కోట్ల వ్యయంతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం ఉత్తరాఖండ్ రాష్ట్రంలో అమలులో ఉన్న క్యాబినెట్ డిజిటల్ విధానాన్ని తెలంగాణ అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసి అమలు చేయనున్నారు.

**ప్రధాన అంశాలు:**

నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ సర్వీసెస్ ఇన్‌కార్పొరేటెడ్ తో చర్చలు జరిపి సాఫ్ట్‌వేర్‌ను అనుకూలీకరిస్తున్నారు. తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ (టీడీటీఎస్)ను నోడల్ ఏజెన్సీగా నియమించారు. ప్రాజెక్టు మొదటి విడతగా రూ. 20లక్షల నిధులు విడుదల చేశారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు ట్యాబ్‌లు,కంప్యూటర్ల ద్వారా ఎజెండాలు, ఫైల్స్ పరిశీలించవచ్చు క్యాబినెట్ నోట్స్, ప్రతిపాదనలు, నిర్ణయాలు పూర్తిగా డిజిటల్ రూపంలో ఉంటాయి. ఈ విధానం ద్వారా పరిపాలనలో వేగం, పారదర్శకత, సౌలభ్యాన్ని పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. డేటా లీకేజీ, హ్యాకింగ్ నివారణకు ప్రత్యేక లాగిన్ ఐడీలు, పాస్‌వర్డ్‌లు, బలమైన సెక్యూరిటీ వ్యవస్థలను అమలు చేయనున్నారు.

## న్యాయమూర్తుల నియామకాలు.. తెర పైకి మళ్లీ స్థానికత అంశం

-మొదటిపేజీ తరువాయి

న్యాయమూర్తుల పోస్టుల కోసం స్థానికేతరుల పేర్లను పరిశీలించడాన్ని నిరసిస్తూ ఈ ఆందోళన చేపట్టారు. గత నెల 15న జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు న్యాయవాదులు వెల్లడించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, భవిష్యత్తులో చేపట్టే న్యాయమూర్తుల నియామకాలకు కేవలం తెలంగాణకు చెందిన వారి పేర్లనే సిఫార్సు చేయాలని సుప్రీంకోర్టు, హైకోర్టు కొలీజియంలను కోరారు. ఈ అంశంపై కేంద్ర న్యాయశాఖ మంత్రి, తెలంగాణ ముఖ్యమంత్రి, గవర్నర్ వంటి రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారికి వినతిపత్రాలు సమర్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. న్యాయమూర్తుల నియామకం కోసం పరిశీలిస్తున్న జాబితాలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన న్యాయవాదుల పేర్లు ఉన్నాయనే సమాచారంతో ఈ నిరసన వెల్లువెత్తింది.

# కొండపై కాదు... ముస్కాన్ పేటలో నేలపై వెలసిన లక్ష్మీ నరసింహుడు

ఇల్లంతకుంట జూన్ 18 తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ముస్కాన్ పేట గ్రామంలో స్వయంభూ లక్ష్మీ నరసింహస్వామి నేలపై వెలిసి భక్తులకు అందుబాటులో ఉన్నారు. స్వామివారు వెలిసి 129 సంవత్సరాలు పూర్తయింది.భక్తుల విరాళాలతో స్వామివారికి అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటీ తెలిపింది. ఇక్కడికి వచ్చి భక్తి శ్రద్ధలతో ఏదైనా కోరిక కోరుకుంటే స్వామివారు తప్పక తీరుస్తారని భక్తుల నమ్మకం. వివాహం, సంతానం, వ్యాపారం ఇలా పద్ధతిగా కోరుకున్న కోరికలు స్వామివారు కాదన కుండా తీరుస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. చుట్టుపక్కల దాదాపు 20 గ్రామాలతో పాటు సిరిసిల్ల,



కరీంనగర్, హైదరాబాద్, సోలాపూర్, ముంబై తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు.బుధవారం రోజు స్వామివారికి చెరుకు రసంతో అభిషేకం చేయిస్తే అనుకున్న కోరికలు తీరడంతో పాటు ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయని విశ్వాసం. ఆలయంలో శివుడు, గణపతి, సుబ్రహ్మణ్యస్వామి ఉప ఆలయాలు కూడా ఉన్నాయి. వివాహం, సంతానం కోసం ముడుపు కట్టుకున్నా, కుజదోష నివారణ పూజ చేసుకున్నా ఫలితం ఉంటుందని భక్తులు చెబుతున్నారు. ఇప్పటివరకు చాలామంది కోరికలు తీరడంతో ప్రజలంతా దీన్ని మహాక్షేత్రంగా భావించి దర్శనం చేసుకుని వెళు తున్నారు.ఈ సందర్భంగా ఆలయ పూజారి లక్ష్మీనరసింహస్వామి దాస్ మాట్లాడుతూ, స్వామి వారిని దర్శించుకున్న ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉంటారని తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చండూరు తెలంగాణ పత్రిక జూన్18

చండూర్ మండలం పుల్లెంల గ్రామానికి చెందిన పెసర్ల చింతయ్య పెద్ద కుమారుడు పెసర్ల గౌతమ్ ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో జాయిన్ చేశారు. పేదరికంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న చింతయ్య పరిస్థితి గురించి పుల్లెంల కాంగ్రెస్ నాయకులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లారు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గారు చికిత్సకు కోసం 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తానని మాటిచ్చారు.వెంటనే చికిత్స కొరకు 2 లక్షల రూపాయల చెక్కును పుల్లెంల కాంగ్రెస్ నాయకులతో బుధవారం సాయంత్రం పెసర్ల చింతయ్య కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్కముల వెంకన్న,ఉప సర్పంచ్ చెడుబుద్ధి ఉషయ్య,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు వడ్డగోని చంద్రశేఖర్ గౌడ్,మాజీ ఎంపీటీసీలు సీత యాదయ్య వడ్డగోని రాఘవేందర్, చండూర్ మాజీ పీఏసీఎస్ చైర్మన్ బొబ్బలి శ్రీనివాస్ రెడ్డి,మండల నాయకులు మందడి శంకర్ రెడ్డి,మాజీ గ్రామశాఖ అధ్యక్షులు ఇరిగి వెంకన్న,గండు కేశవులు, వార్డు మెంబర్లు భూతరాజు బాలరాజు, రసాల మంజుల వెంకన్న,మాజీ వార్డు మెంబర్లు ఇరిగి బుచ్చయ్య, పోలే చంద్రయ్య,సీత మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసీ ప్రజల సంక్షేమం,అభివృద్ధి కొరకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది



-గద్దమడుగు గోత్తికోయ గుంపు, కొత్తపల్లి గ్రామంలో చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో పాల్గొన్న డిఎస్పి అరుణ్ కుమార్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ జూన్ 18

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు గురువారం దుమ్ముగూడెం మండలం గద్దమడుగు గోత్తికోయ గుంపు, కొత్తపల్లి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లా డుతూ జిల్లాలోని వలస ఆదివాసీల సంక్షేమం, అభివృద్ధి కోసం పోలీస్ శాఖ తరఫున ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు.ఆదివాసీ ప్రజలకు కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని



యువత, పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు.గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు. వర్షాకాలంలో తమ ఇండ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అధికంగా మురుగు నీరు చేరడం వలన దోమలు అధికమై డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాల బారిన పడే అవకాశం ఉందని



తెలియజేశారు. గంజాయి,మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రభావాలను గ్రామస్తులకు వివరించి ఎవరైనా గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లుగాని, వినియోగిస్తున్నట్లుగాని తెలిస్తే సమాచారాన్ని పోలీసు వారికి తెలియజేయవలసిందిగా కోరారు. ఓటీపీలు ఎవరికి షేర్ చేయవద్దని, అనవసర లింకులు క్లిక్ చేయవద్దని సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్లు ధరించాలని, రోడ్డు భద్రత పై అవగాహన ఉండాలని సూచనలు చేశారు. అనంతరం గ్రామ ప్రజలకు గృహ అవసర వస్తువులను, పిల్లలకు పలకలు, పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వెంకటప్పయ్య, ఎస్సై జగన్మోహన్ చారి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్. ప్రక్రియను పారదర్శకంగా,సమర్థవంతంగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.

మల్లాపూర్ మండలం (తెలంగాణ పత్రిక) జూన్ 18

ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ బీ.ఎల్.ఓ.లకు శిక్షణ కార్యక్రమం మల్లాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి సంబంధించిన బూత్ స్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో బీఎల్ఓల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర పునర్విమర్శ ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల



ప్రకారం పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహిం చాలని సూచించారు. ఇంటింటి సర్వే సందర్భంగా ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్ల నుంచి వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి,నిబంధనల మేరకు పరిష్కరించాలని, ఓటరు జాబితాల నాణ్యతను మెరుగుపరచడంలో బీఎల్ఓలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ ఎన్నికల ప్రక్రియపై విశ్వాసాన్ని పెంపొందించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్, ఎంపిడివో, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలి

-సీఐటీయూ డిమాండ్

-విద్యార్థుల మెనూ చార్జీలను రూ.25కు పెంచాలని వినతి




దమ్మపేట తెలంగాణ పత్రిక , జూన్ 18

మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు రూ.10,000 వేతనం పెంచి అమలు చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు మెనూ చార్జీలను రూ.25కు పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. గురువారం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంఈఓ జగపతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో వంట కార్మికులు గత 24 ఏళ్లుగా సేవలందిస్తున్నప్పటికీ ఏ ప్రభుత్వం కూడా వారికి కనీస వేతనాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అమలులో ఉన్న మెనూను పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల మధ్య కొనసాగించడం కష్టసాధ్యమైందన్నారు. వంట గ్యాస్‌కు ప్రత్యేక బడ్జెట్ నిధులు కేటాయించకపోవడం వల్ల గ్యాస్ ధరల భారం కార్మికులపై పడుతోందని పేర్కొన్నారు. కోడిగుడ్లు, వంట గ్యాస్‌ను ప్రభుత్వం నేరుగా పాఠశాలలకు సరఫరా చేయాలని కోరారు. అలాగే రాజకీయ ఒత్తిళ్లకు లోబడకుండా అనుభవజ్ఞులైన పాత కార్మికులను తొలగించవద్దని, వంట కార్మికులకు గుర్తింపు కార్డులు, సంవత్సరానికి రెండు జతల యూనిఫాంలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, మధ్యాహ్న భోజన వర్కర్ల సీనియర్ మండల అధ్యక్షురాలు సత్యవతి, కార్యదర్శి శ్రీదేవి, రోజా, జయలక్ష్మి, సుగుణ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ లో జరుగు వ్యకాస రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

-వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

-గట్టుప్పల మండల కేంద్రంలో-పోస్టర్ విడుదల ప్రచారం

చండూరు తెలంగాణ పత్రిక జూన్ 18

విద్యా, వైద్య రంగాల్లో విచ్చలవిడి ఫీజుల దోపిడి జరుగుతున్నదని, వీటి నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు తేవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు . గురువారం రోజున గట్టుప్పల మండల కేంద్రంలో మహబూబ్నగర్ పట్టణంలో జరుగు వ్యవసాయ కార్మిక సంఘం నాలుగవ రాష్ట్ర మహాసభల కరపత్రాలను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథ మిక పాఠశాలలనుంచి విశ్వ విద్యాలయాల వరకు ఏండ్ల తరబడి పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయని . ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య కేవలం 16నుంచి 19లక్షలు మాత్రమే ఉందన్నారని . తగినన్ని తరగతి గదులు, పర్నీచర్, టాయి లెట్లు, కాంపౌండ్ వాల్లు, క్రీడా సామాగ్రి, లైబ్రరీలు లేని పాఠశాలలు వేల సంఖ్యలో ఉన్నాయని . వసతి గృహాల్లో సౌకర్యాలు లేవని, ఇట్లాంటి పరిస్థితుల్లో బడ్జెట్లో కేటాయింపులు నామమాత్రంగా ఉన్నాయన్నారు. కేజీటు పీజీ ఉచిత విద్యను అందించాలని మరో పక్క ప్రయివేటు విద్యా సంస్థల్లో 30లక్షల మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారన్నారని వీరి నుంచి ఇష్టం వచ్చిన రీతిలో ఫీజులు వసూలు చేస్తున్నారనీ, ఈ విషయం ప్రభుత్వాలకు తెలిసినా ఎందుకు ఫీజుల నియంత్రణ



చట్టాన్ని తీసుకురావటం లేదని ప్రభుత్వ రంగంలో 6,500 ఆస్పత్రుల్లో 70వేల పడకలున్నాయని పదివేలకు పైగా ఉన్న ప్రయివేటు ఆస్పత్రుల్లో లక్ష పడకలకు పైగా . ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్లు, ప్రొఫెసర్లు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు తదితర సిబ్బంది కొరతతో పాటు నిధుల లేమి తీవ్రంగా ఉందని . మరో పక్క కార్పొరేట్ ఆస్పత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని . వైద్య ఖర్చులు భరించలేక రోగుల కుటుంబాలు గుల్లవుతున్నాయని ప్రభుత్వ వైద్యం పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ప్రయివేటు వైద్యాన్ని ఆశ్రయిస్తున్నారని ప్రయివేటు ఆస్పత్రులలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని నిరుద్యోగులు జేఏసీలుగా ఏర్పడి ఆందోళనలు చేస్తున్నారన్నారని . ఇప్పటికే ఖాళీగా ఉన్న రెండు లక్ష?ల ఉద్యోగ ఖాళీలను ఎందుకు భర్తీ చేయటం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉపాధి అవకాశాలను కల్పించటంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో ప్రభుత్వం ఫెయిలయిందని రేషన్ షాపుల ద్వారా ఒక వ్యక్తికి ఆరు కేజీలు మాత్ర మే రేషన్ ఇస్తున్నారని గుర్తు చేశారు. వాటితో పాటు 14రకాల సరుకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆరు గ్యారెంటీ ల అమలుపై రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదని నిత్యవసర సరుకులు విపరీతంగా పెరుగుతున్న వాటిని కంట్రోల్ చెయ్యకపోవడం ఆందోళన కలిగిస్తుందని 50 రోజులు పని దినాలు పెంచుతానని 400 కూలీ ఇస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి మోడీ ప్రభుత్వం తెచ్చిన వి బి జి రాంజీ చట్టాన్ని అమలు చేయమని ప్రకటించకపోవడం చూస్తే పేదల కడుపు కొట్టే దానిలో మోడీ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తేడా లేదని అన్నారు ఇంటి స్థలం లేని వారికి 150 గజాల ఇండ్ల స్థలం ఇచ్చి ఇండ్ల స్థలం ఇస్తామన్న మాట భూమిలేని వ్యవసాయ కూలీలకు 12000, కౌలు రైతులకు 15000 ఇస్తామని మహిళలకు 2500 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లకు తులం బంగారం 500 కే గ్యాస్ సిలిండర్నిరుద్యోగులకు 5 లక్షల లోన్ వంటి హామీలు ఒక్కటి కూడా అమలు కాలేదని తెలియజేశారు జూన్ 20 21 22 తేదీలలో మహబూబ్నగర్లో జరుగు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలలో వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కర్నాటి సుధాకర్ నాయకులు నల్లవెల్లి బిక్షం బొబ్బల చంద్రయ్యఖమ్మం రాములమ్మ అంశమ్మ ముత్తమ్మ చంద్రమ్మయాదమ్మ తదితరులు పాల్గొన్నారు

## బి.టి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ




ల్లంతకుంట జూన్ 18 తెలంగాణ పత్రిక

ఎండ తీవ్రత నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఇల్లంతకుంట బస్టాండ్ ఆవరణలో బి.టి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 లీటర్ల మజ్జిగ ఉచితంగా పంపిణీ చేశారు.ఫౌండేషన్ ఛైర్మన్ బెంద్రం తిరుపతి రెడ్డి గేదె పాలతో తయారుచేసిన మజ్జిగను ప్రతి గురువారం ప్రజలకు అందిస్తున్నారు.గత 16 ఏళ్లుగా వేసవిలో 100 రోజుల పాటు చలివేంద్రం ఏర్పాటు చేసి మినరల్ వాటర్ ఇస్తున్నామని, అదనంగా మజ్జిగ పంపిణీ కూడా చేస్తున్నామని తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో మ్యకల మల్లేశం, గుగ్గిళ్ల ఆంజనేయులు, బొంగోని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారుద.

## బుద్ధుడు చిత్రపటం అందజేసి శాలువాతో సన్మానం

**-పివికె గని నూతన మేనేజర్ రవి కిరణ్‌కు కార్మికుల ఆత్మీయ స్వాగతం**



తెలంగాణ పత్రిక, కొత్తగూడెం, జూన్ 18:

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం ఏరియాలోని పివికే బొగ్గు గని నూతన మేనేజర్‌గా రవి కిరణ్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గని కార్మికులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎస్సీ ఎంప్లాయిస్ యూనియన్ ఫిట్ సెక్రటరీ సావటి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో నూతన మేనేజర్ రవి కిరణ్‌కు బుద్ధుడు చిత్రపటాన్ని అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ పివికే గనిని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కార్మిక వర్గం యూనియన్లకు అతీతంగా మేనేజ్మెంట్‌కు పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. కార్మికుల సంక్షేమం, భద్రత, సమస్యల పరిష్కారంలో యాజమాన్యం మానవతా దృక్పథంతో స్పందించాలని కోరారు. నూతన మేనేజర్ రవి కిరణ్ మాట్లాడుతూ గని అభివృద్ధి, ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కార్మికుల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు. భద్రతా ప్రమాణాలకు ప్రాధాన్యత ఇస్తూ అందరి సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలక రాజయ్య, శ్రావణ్, శ్రీకాంత్, గడప రాజయ్య, ఎన్. వెంకటేష్, శంకర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## వరదవెల్లి దత్తాత్రేయ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 18, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం వరదవెల్లి గ్రామంలోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు చల్లటి నీరు, అన్నప్రసాదం అందిస్తూ సేవా కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆవుల లక్ష్మారెడ్డి, జనగాం లక్ష్మణ్, మోహన్ బాబు, సాన్విక, బాలలక్ష్మి, విజయ్, నాగరాజు తదితరులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా భక్తులు చల్లటి నీరు, అన్నప్రసాదం అందించిన సేవలను అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. నిర్వాహకులు భక్తులకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేదలకు గూడు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం"







**-ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వం**

వెల్దుర్తిమండల ప్రతినిధి,జూన్ 18 (తెలంగాణ పత్రిక):

నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసి వారికి భద్రమైన నివాసం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. గురువారం వెల్దుర్తి మండలంలోని నెల్లూరు బస్వాపూర్ గ్రామంలో నిర్మాణాలు పూర్తయిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులను అభినందించిన రాజిరెడ్డి, సొంత ఇల్లు ప్రతి పేద కుటుంబ హక్కు అని పేర్కొన్నారు. గతంలో ఇళ్లులేక ఇబ్బందులు పడిన నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా స్థిరమైన నివాస సౌకర్యం కల్పిస్తోందన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో అర్హులైన నిరుపేద కుటుంబాలను గుర్తించి వారికి ఇళ్ల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. గ్రామాల అభివృద్ధితో పాటు నిరుపేద కుటుంబాల జీవన ప్రమాణాల మెరుగుదలకూ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేశం, తాజా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నంబూద్రి గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్, శేఖర్ గౌడ్ ,మహిళా అధ్యక్షురాలు ముత్తబాయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గ గౌడ్, నిరంజన్ రెడ్డి, కృష్ణ ,రవి వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో వన మహోత్సవ ప్రారంభ కార్యక్రమం

చండూర్ తెలంగాణ పత్రిక జూన్ 18

మునిసిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, కమీషనర్ ఎల్ మల్లేశం, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఇట్టి కార్యక్రమానికి చండూరు ఆర్‌డీఓ, తహశిల్దార్ హాజరుకావడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌డీఓ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ మరియు వాతావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను స్వీకరించాలని సూచించారు. హరితహారం మరియు వనమహోత్సవ కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేసి భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, ఈ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంతో పట్టణంలో వనమహోత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. పట్టణాన్ని మరింత హరితమయంగా మరియు అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలను విస్తృతంగా భాగస్వాములను చేయనున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి మనుగడను నిర్ధారించడం కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించడం, రక్షణ చర్యలు చేపట్టడం మరియు వాటి పెరుగుదలను పర్యవేక్షించడం కోసం మున్సిపాలిటీ ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ వనజ రాణి, మున్సిపల్ చైర్మన్ డా,, కోడి శ్రీనివాసులు, మునిసిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం, తహశిల్దార్ రమాకాంత్ శర్మ, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు తెలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మ వెంకన్న, కటకం రమేష్ , కో–ఆప్షన్ సభ్యులు షేక్ ఖలీల్, మొగుదాల సతమ్మ వెంకన్న, వీణ. సలీమా షరీఫ్, మున్సిపల్ అధికారులు సాయి భరద్వాజ్, జగన్, సాయి రామ్, పర్యావరణ ఇంజనీర్ అరవింద్ రెడ్డి, మునిసిపల్ సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## కిడ్నాప్ దోపిడీ కేసు ఛేదించిన ఆత్మకూర్ పోలీస్

**- 8 మంది నిందితుల అరెస్ట్**
**- పరకాల ఎసిపి సతీష్ బాబు**

ఆత్మకూర్, జూన్ 18:

వాహనాల తాకట్టు పేరుతో భారీ మోసాలకు పాల్పడుతూ, యువకుడిని కిడ్నాప్ చేసి దాడి చేసి నగదు, మొబైల్ ఫోన్ లాక్కున్న కేసును ఆత్మకూర్ పోలీసులు ఛేదించారు. ఈ సందర్భంగా గురువారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరకాల ఏసీపీ సతీష్ బాబు మాట్లాడుతూ ఈ కేసులో 8 మంది నిందితులను అరెస్ట్ చేసి, రెండు కార్లు, రెండు ఐఫోన్లు, నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. హనుమకొండకు చెందిన సంగాని సూర్యకిరణ్ వర్మ, ఆకారపు ప్రవీణ్ కుమార్ కలిసి అద్దెకు తీసుకున్న వాహనాలను ఇతరుల వద్ద తాకట్టు పెట్టి డబ్బులు తీసుకునేవారు. అనంతరం జీపీఎస్ ట్రాకర్, డూప్లికేట్ తాళాల సహాయంతో ఆ వాహనాలను తిరిగి స్వాధీనం చేసుకొని యజమానులు, డబ్బులు ఇచ్చిన వారిని మోసం చేస్తూ వచ్చారు. ఈ క్రమంలో ఆత్మకూర్ మండలానికి చెందిన గౌని శ్రీకాంత్ వద్ద వాహనాలను తాకట్టు పెట్టి డబ్బులు తీసుకున్న నిందితులు, అనంతరం వాహనం తిరిగి ఇవ్వాలంటూ ఒత్తిడి చేశారు. వాహనం అప్పగించకపోవడంతో నిందితులు కుట్రపన్ని జూన్ 10న శ్రీకాంత్‌ను ఆత్మకూరులోని ఏవీఆర్ బేకరీ సమీపం నుంచి బలవంతంగా కారులో ఎక్కించి అపహరించారు. అతడిని కోమటిపల్లి టోల్‌గేట్ సమీపంలోని కొండ ప్రాంతానికి తీసుకెళ్లి తీవ్రంగా కొట్టడంతో పాటు, అతని వద్ద ఉన్న ఐఫోన్ 17 ప్రో మొబైల్ ఫోన్ మరియు రూ.3,000 నగదును లాక్కొన్నారు. అనంతరం చంపేస్తామని బెదిరించి, తర్వాత కేయూసీ పోలీస్ స్టేషన్ సమీపంలో వదిలి వెళ్లిపోయారు.





బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుల్లో 8 మందిని అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఆస్తి:ఐఫోన్ మొబైల్ ఫోను,రూ.3,000 నగదు, టాటా నెక్సాన్ కారు,స్విఫ్ట్ కారు ,మరో ఐఫోన్ మొబైల్ ఈ కేసులో ప్రధాన నిందితులపై కిడ్నాప్, దోపిడీ, బెదిరింపులు, కుట్ర తదితర నేరాల కింద కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు పరకాల ఏసీపీ సతీష్ బాబు తెలిపారు. ఈ సమావేశంలో ఆత్మకూర్ సిఐ సంతోష్, ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ముందస్తు అరెస్ట్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 18, తెలంగాణ పత్రిక

విద్యా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సీఎం ఇల్లు ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో బీఆర్ఎస్వీ నాయకులు, కార్యకర్తలను ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్న నాయకులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని అన్నారు. విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్న వారిపై అక్రమ నిర్బంధాలు విధించడం సరికాదని



పేర్కొన్నారు.ఎన్ని అరెస్టులు చేసినా, ఎన్ని ఆంక్షలు విధించినా విద్యార్థుల సమస్యలపై బీఆర్ఎస్వీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడుతోందని విమర్శించారు.విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు.

# అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి

-పెండింగ్ బిల్లులపై సమగ్ర నివేదిక సమర్పించాలి
-అవసరమైన కొత్త అభివృద్ధి ప్రతిపాదనలు రూపొందించి అందించాలి
-అభివృద్ధి పనుల్లో ఉన్న క్రిటికల్ గ్యాప్స్‌ను గుర్తించి వెంటనే పూర్తి చేయాలి
-వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి జూన్18 ( తెలంగాణ పత్రిక )



జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో పూర్తయ్యేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఅధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఎంఐడీసీ, ఇరిగేషన్ శాఖల అధికారులతో జిల్లాలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులపై శాఖల వారీగా సమగ్ర నివేదిక సిద్ధం చేసి అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి కావడంతో పాటు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో అవసరమైన కొత్త ప్రతిపాదనలు ఏమైనా ఉంటే రూపొందించి సమర్పించాలని సూచించారు. ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉండే అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. పనుల అమలులో ఎక్కడైనా క్రిటికల్ గ్యాప్స్ ఉన్నట్లయితే వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల పరిధిలో జిల్లాలో ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ఏమైనా ఉంటే వాటికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తయ్యేలా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని, ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించే దిశగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో , ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, ఆర్ అండ్ బి ఈఈ భావ్‌సింగ్,కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

-యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఉత్తమ పౌరులుగా ఎదగాలి
-జూన్ 17 నుంచి 26 వరకు జిల్లావ్యాప్తంగా "నషా ముక్త్ భారత్ సప్తాహ్" నిర్వహణ
-నషా ముక్త్ భారత్ అభియాన్" పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి జూన్18 ( తెలంగాణ పత్రిక )



సమాజాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు. గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షపోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. యువత వ్యసనాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును సురక్షితంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. జిల్లాలో "నషా ముక్త్ భారత్ సప్తాహ్" కార్యక్రమాలను ఈ నెల 17వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వ్యసనానికి గురైన వారికి సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 14446 నేషనల్ డీ-అడిక్షన్ హెల్ప్‌లైన్ సేవలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అవసరమైన వారు ఈ సేవలను వినియో గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కాలిందిని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ప్రమోద్ కుమార్, సూప రింటెండెంట్ రాజయ్య, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ స్వర్ణలత, డీహెచ్‌ఈడబ్ల్యూ-డీఎంసీ అరుణ, బ్లాక్ కోఆర్డినేటర్ హసీబ్, డీ-అడిక్షన్ సెంటర్ కోఆర్డినేటర్ శ్యామల మరియు వారి బృందం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతులను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం

-సన్నవడ్ల కు బోనస్ ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే.
-రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ఎరువులను రాష్ట్ర రైతులకే వినియోగించాలి.
-వచ్చే పంట కాలానికి సన్నవడ్లకు బోనస్ చెల్లిస్తాం.
-రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే ఎరువులు రాష్ట్రానికే చెందాలి.
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 18( తెలంగాణ పత్రిక )



హైదరాబాద్ అసెంబ్లీ సీఎల్పీ కార్యాలయం లో గురువారం రోజున ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ. ఇక్కడ ఉత్పత్తి అవుతున్న యూరియా ఎరువులను మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలకు రవాణా చేయడం వల్ల తెలంగాణలో కోరుత ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఏప్రిల్, మే మాసాలకు సంబంధించిన 47 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇంకా రాష్ట్రానికి రావాల్సి ఉందని చెప్పారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు ఇద్దరు ఏనాడు పట్టించుకోలేదని విజయ రమణారావు తెలిపారు. రైతు గోస పేరిట యాత్రలు చేసిన బిజెపి నేతలకు యూరియా సమకూర్చే ఆలోచన లేదన్నారు. రాష్ట్రంలో ఎనిమిది మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రైతు సమస్యలను ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. రైతు గోస ఏమో కాని.. బిజెపి నేతల గోసే చూస్తే జాలి వేస్తోందని చెప్పారు. గతంలో కేసీఆర్ సన్నవడ్ల కు ఎన్నడు బోనస్ ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సన్నవడ్ల కు ఇస్తున్నదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 2 వేల కోట్ల బోనస్ రైతులకు చెల్లించడం జరిగిందని చెప్పారు. అలాగే, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా వడ్ల కొనుగోళ్లు పూర్తి చేసినట్టు చెప్పారు. రాష్ట్రంలో 75 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను సేకరించడం జరిగిందని చెప్పారు. మార్క్ఫెడ్ ద్వారా 15 లక్షల మెట్రిక్ టన్నుల మక్కలను సేకరించినట్టు చెప్పారు. ప్రభుత్వానికి మక్కల కొనుగోలు వల్ల నష్టం వచ్చినప్పటికీ రైతుల కోసం భరించడం జరిగిందన్నారు. సన్నవడ్ల కు మళ్లీ బోనస్ చెల్లించడం జరుగుతుంది అని స్పష్టం చేశారు. వరి పంట వేయవద్దని తమ ప్రభుత్వం ఏనాడు చెప్పలేదని, పంటల మార్పిడి వల్ల భూసారం పెరుగుతుందని అలాగే, పామాయిల్ తోటల పెంపకం లాభాసటి వ్యాపారం అని రైతులను చైతన్యం చేయడం జరిగిందని చెప్పారు. భవిష్యత్తు అవసరాల కోసం పామాయిల్ విత్తనాలను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోకుండా రాష్ట్రంలోని తోటల పెంపకం చేయాలని మాత్రమే రైతులకు చెప్పడం జరిగిందన్నారు. కేటీఆర్, హరీష్ రావులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని విమర్శించడమే ధ్యేయం గా పెట్టుకున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడానికి ఇద్దరు పోటీపడుతున్నారని చెప్పారు

# యూరియా బుకింగ్ యాప్ జూన్ 20 నుంచి ప్రారంభం

-జిల్లాలో 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఎ నిల్వలు అందుబాటులో
-రైతులు ముందస్తు కొనుగోళ్లకు వెళ్లవద్దని సూచన
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 18 ( తెలంగాణ పత్రిక )



వానాకాలం-2026 సీజన్‌కు సంబంధించి రైతులకు యూరియా సరఫరాను మరింత పారదర్శకంగా, సులభతరంగా అందించేందుకు జూన్ 20వ తేదీ నుంచి జిల్లాలో యూరియా బుకింగ్ యాప్‌ను అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఇవి సుమారు 4 లక్షల 40 వేల బస్తాలకు సమానమని ఆయన పేర్కొన్నారు. రైతులు యూరియా కొరతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.రైతులు ఒకేసారి ముందస్తుగా యూరియా కొనుగోలు చేయకుండా, అవసరమైన సమయంలో మాత్రమే యాప్ ద్వారా బుక్ చేసుకొని తమకు నచ్చిన ఎరువుల దుకాణంలో యూరియా పొందవచ్చని తెలిపారు. ఒకసారి యూరియా పొందిన రైతు తిరిగి అవసరమైతే 15 రోజుల అనంతరం మాత్రమే పొందగలడని పేర్కొన్నారు.యాప్ ద్వారా బుక్ చేసిన యూరియా బస్తాలను సంబంధిత రైతు మాత్రమే పొందగలడని, తద్వారా జిల్లాలోని ప్రతి రైతుకు సమానంగా యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. కావున రైతులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, ముందస్తు కొనుగోళ్లకు వెళ్లకుండా అవసరమైన సమయంలో మాత్రమే యూరియాను బుక్ చేసుకొని ప్రశాంతంగా పొందాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో సూచించారు.

## జగిత్యాలలో రోడ్డు ప్రమాదంలో టెక్కీ మృతి

జగిత్యాల పట్టణం,జూన్ 18 ( తెలంగాణ పత్రిక )



జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషాద ఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. సిరిసిల్ల బైపాస్ రోడ్డుపై హైదరాబాద్ నుండి జగిత్యాలకు వస్తున్న షేరింగ్ కారును ఎదురుగా వస్తున్న డీసీఎం వ్యాన్ బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న చింత అభిషేక్ (30) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగం చేస్తున్న అభిషేక్ సొంతూరు జగిత్యాలకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంతో జగిత్యాల పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఇందిరమ్మ ఇండ్ల పథకంలోగుడిసెల్లో నివసించే నిరుపేదలకే తొలి ప్రాధాన్యత

-జుక్కల్ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు



కామారెడ్డి, జూన్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాజుక్కల్ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, నిర్మాణ పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ నిమ్మ వి.గిరి సంబంధిత అధికారు లతో కలిసి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు గురువారంసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, లబ్ధిదారులు తమ ఇల్లు నిర్మాణ దశకు అనుగుణంగా డేటా సక్రమంగా అప్‌డేట్ అయ్యిందో లేదో అధికారుల ద్వారా పరిశీలించుకోవాలని సూచించారు. నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ గృహ పథకంలో తొలి ప్రాధాన్యత కల్పించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోసిన పాత రాజు



కామారెడ్డి ,జూన్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబిబిపేటలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాత రాజు ఆధ్వర్యంలో గురువారంఇంద్రమ్మ ఇల్లుకు ముగ్గు వేయడం జరిగింది గత కొన్ని సంవత్సరాల నుండి ఇల్లు కోసం చాలా ఇబ్బందులు పడ్డాము కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చాక మాకు ఇంద్రమ్మ ఇల్లు రావడం చాలా సంతోషకరంగా ఉంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ కి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ సాత్విక ఉపసర్పంచ్ చందుపట్ల ప్రశాంత్ వార్డు మెంబర్ మల్లు మాజీ మండల అధ్యక్షుడు సుతారి రమేష్ జిల్లా నాయకులు మహమ్మద్ సలీం మండల యువజన అధ్యక్షుడు మల్లుగారి మహేష్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ అరుణ్ శర్మ మ్యాదరి సృజన స్వామి ప్రవీణ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ



కామారెడ్డి ,జూన్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అంబర్పేట గ్రామంలో సర్పంచ్ ఆరుట్ల కవిత అనిల్ ఆధ్వర్యంలో గురువారం పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రహరీ గోడ పనులకు ప్రభాకర్ రావు 15 లక్షల నిధులను సమకూర్చినందున ఆయన మేనకోడలు దూరవి నిర్మల సత్యం రావు చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రహరీ గోడ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గౌడ్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉద్యోగుల నిరసన



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 18.

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని స్టేజ్ -1, స్టేజ్ -2 ల్లో కోల్ ప్లాంట్, యాష్ ప్లాంట్ల నిర్వహణ ను ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించె ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ బి టి పి ఎస్ జేఏసీ నాయకులు జెన్కో డైరెక్టర్ థర్మల్ రాజశేఖర్ రెడ్డి ఎదుట నిరసన తెలిపారు.వై టి పి ఎస్ నిర్వహణ పనులను ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించే ప్రయత్నాన్ని నిరసిస్తూ నినాదాలు రాసి ఉన్న ప్ల -కార్డులు ధరించారు. ఈ సందర్భంగా ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగిస్తే జరిగే దుష్పరిణామాలను డైరెక్టర్ కు వివరించారు.అనంతరం జెన్కో ఆద్వర్యంలోనే పనులను నిర్వహించాలని వినతి పత్రం ఇచ్చారు. విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ బి. రవిప్రసాద్, తెలంగాణ పవర్ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు డి.మహేష్,కార్మిక సంఘం-1535 ప్రెసిడెంట్ వి. ప్రసాద్,కార్మిక సంఘం- 1104 ప్రధాన కార్యర్శి బి. సత్యనారాయణ,కార్మిక సంఘం -327 ప్రెసిడెంట్ బి.కృష్ణ, కెమిస్ట్రీ అసోసియేషన్ నాయకులు దయాకర్, తెలంగాణ డిప్లమ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు వి.అనిల్ బీసీ అసోసియేషన్ నాయకులు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా పల్లవి స్కూల్ ప్రారంభోత్సవం




రాజేంద్రనగర్ ప్రతినిధి జూన్ 18 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నానాజీపూర్ గ్రామ పరిధిలో ఏర్పాటుచేసిన పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ను నేడు శుక్రవారం రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పల్లవి స్కూల్ యాజమాన్యం రాజకీయ నాయకులు ప్రముఖులు పాల్గొననున్నారు.

# పిల్లల ఓపీలో రద్దీ లేకుండా క్యూ విధానంలో సేవలు అందించాలి







-ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్అవుట్స్ లేకుండా ప్రతి విద్యార్థిని తిరిగి చేర్పించాలి
-అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలి
-ప్రతి చిన్నారి ఎదుగుదల, గర్భిణుల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించాలి
-మాతా శిశు ఆసుపత్రి, బందారికుంట ఎంపీపీ ఎస్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి జూన్18 ( తెలంగాణ పత్రిక )

పిల్లల ఓపీలో రద్దీ లేకుండా క్యూ విధానంలో సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం పెద్దపల్లి పట్టణంలోని మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని నోటీస్ బోర్డు, ఓపీ కౌంటర్‌ను పరిశీలించి, ఓపీ నమోదు ప్రక్రియను ధృవీకరించారు. ముఖ్యంగా పిల్లల ఓపీ విభాగంలో రద్దీ ఏర్పడకుండా క్యూ విధానంలో సేవలు అందేలా అవసరమైన నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల ఆసుపత్రిలో విధుల్లో చేరిన నూతన వైద్యులు జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి పట్టణంలోని బందారికుంట ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాల, అదే ప్రాంగణంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు పాఠశాలలో విద్యార్థుల సంఖ్యపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ పాఠశాలల నుంచి ఒక్క విద్యార్థి కూడా మధ్యలో చదువు మానకుండా ప్రతి విద్యార్థిని ప్రత్యేకంగా ఫాలోఅప్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న కొత్త సౌకర్యాలు, మెరుగైన విద్యా వాతావరణంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి అదనపు ప్రవేశాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అంగన్‌వాడీ కేంద్రంలో గుడ్లు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సరుకులు స్వీకరించే దశలోనే నాణ్యతను తనిఖీ చేయాలని, నిల్వలను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్వహించాలని సూచించారు.ప్రతి చిన్నారి ఎదుగుదలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, గర్భిణుల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, ఆర్ఎంఓ డాక్టర్ విజయ్, ఇతర వైద్య సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిఘా నీడలో ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామం

-డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరి సహకారం అవసరం.
-రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలి: జిల్లా ఎస్పీ.

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 18, తెలంగాణ పత్రిక





రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామంలో “నేను సైతం” కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 11 సీసీ కెమెరాల ప్రారంభోత్సవనికి జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హాజరై ప్రారంభించారు.ఈసందర్భంగా గ్రామ ప్రజలతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రజలకు సీసీ కెమెరాల ప్రాముఖ్యత, డ్రగ్స్,గంజాయి వంటి మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు,రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...”నేను సైతం” కార్యక్రమంలో భాగంగా ప్రజల సహకారంతో జిల్లాలో కొత్త సీసీ కెమెరాల ఏర్పాటు కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు, వ్యాపారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు.నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపు, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఆధునిక సాంకేతికతతో నేరాలను అరికట్టి నిందితులపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కృషి.**

జిల్లాలో డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు చేపడుతూ, యువతను మత్తు పదార్థాల దుష్ప్రభావాల నుంచి రక్షించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.డ్రగ్స్ రహిత జిల్లాగా రాజన్న సిరిసిల్లను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ లేదా గంజాయి విక్రయాలు, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

**రోడ్డు భద్రతా నియమాలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలి.**

ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణిచాలని ప్రజలకు సూచించారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిచమన్నారు. కోరుట్లపేట గ్రామంలో ఒక రోడ్డు ప్రమాదం జరగకపోవడం కోరుట్లపేట గ్రామ ప్రజల అవగాహనకు నిదర్శనంగా నిలిచిందన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,ద్విచక్ర వాహనదా రులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని,పరిమితి కి మించిన వేగంతో వాహనాలు నడపవద్దని ,రాంగ్ రూట్‌లో ప్రయాణించవద్దన్నారు. ఈ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్ర చారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ రాహుల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జ్యోతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా నిర్భయంగా ఫిర్యాదు చేయాలి

-మహిళ భద్రతపై పని ప్రదేశాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు : జిల్లా షీ టీమ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 18, తెలంగాణ పత్రిక



జిల్లాలో మహిళల భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో మహిళలు పని చేసే ప్రదేశాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో మహిళలపై జరిగే లైంగిక వేధింపుల నివారణ, పని ప్రదేశాల్లో భద్రతా చర్యలు, మహిళలకు సంబంధించిన చట్టాలు మరియు వారి హక్కులపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం గంబిరావుపేట మండలంలోని ముచ్చెర్ల, లింగన్నపేట గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు హాజరయ్యే మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మహిళలు ఎలాంటి వేధింపులకు గురైనా నిర్భయంగా జిల్లా షీ టీమ్ హెల్ప్‌లైన్ నంబర్ 87126 56425కు ఫిర్యాదు చేయాలని సూచించారు.ఫిర్యాదు అందిన వెంటనే నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని షీ టీమ్ అధికారులు తెలిపారు. అలాగే సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో సంభాషణలు చేయకుండా జాగ్రత్త వహించాలని, వ్యక్తిగత సమాచారం, ఫోటోలు లేదా ఇతర వివరాలను గుర్తు తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐలు ప్రమీల, రవి, సిబ్బంది శ్రీనివాస్, ప్రియాంక, శ్రీలత పాల్గొన్నారు.

# యాభై వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి చర్యలు తక్షణమే చేపట్టాలి

-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 18




జగిత్యాల సహకార శాఖ ఆధ్వర్యం లో తలపెట్టిన యాభై వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి అవసరమైన అన్ని చర్యలు తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆదేశించారు.గురువారం కలెక్టర్ అధ్యక్షతన ఐదో జిల్లా సహకార అభివృద్ధి మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ధాన్యం సేకరణ లో తెలంగాణ రాష్ట్రం లో మూడో స్థానంలో ఉందన్నారు. పెరుగుతున్న ధాన్యం సేకరణ కు అనుగుణంగా గోదాముల నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూరు వద్ద సహకార శాఖ ఆధ్వర్యంలో గోదాముల నిర్మాణాని కి ఇప్పటికే భూమి కేటాయింపు చేశామన్నారు. మిగతా పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా సహకార సంఘాల ఆధ్వర్యంలో సోలార్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసే దిశ గా కార్యాచరణ ను వెంటనే చేపట్టాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ జిల్లా సహకార అధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ,జిల్లా సహకార అధికారి సిహెచ్. మనోజ్ కుమార్ , జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, కరీంనగర్ కేంద్ర సహకార బ్యాంకు ముఖ్య కార్య నిర్వహణాధికారి సత్యనారాయణ రావు, నాబార్డ్ డి డి ఏం, రెడ్కో అధికారి లక్ష్మి కాంత రావు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారి నవీన్ కుమార్, లక్మి నారాయణ, జిల్లా మత్స్య శాఖ అధికారి సురేష్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

-యోగ ఫర్ హెల్తీ ఏజింగ్" ఇతివృత్తంతో జూన్ 21న భారీ యోగా శిబిరం

-ప్రజలు, విద్యార్థులు, యువత, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి జూన్18( తెలంగాణ పత్రిక )

జూన్ 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఆయుష్ విభాగం మరియు జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో “యోగ ఫర్ హెల్తీ ఏజింగ్”అనే ఇతివృత్తంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో భారీ యోగా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. యోగా ద్వారా ఒత్తిడి లేని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని పేర్కొన్న కలెక్టర్, జిల్లా ప్రజలు, యువత, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం



చేయాలని పిలుపునిచ్చారు.జూన్ 21వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటలకు కార్యక్రమం ప్రారంభం కానుండగా, పాల్గొనేవారు ఉదయం 5.45 గంటలకు వేదికకు చేరుకోవాలని సూచించారు.యోగా శిక్షణ మరియు ప్రదర్శన అందరికీ పూర్తిగా ఉచితమని తెలిపారు. పాల్గొనే వారు తమ వెంట సొంత యోగా మ్యాట్ (చాప) లేదా తెల్లటి దుప్పటి తీసుకురావాలని, ఆసనాలు సులభంగా చేయడానికి అనువైన లూజ్ దుస్తులు ధరించి రావాలని సూచించారు.ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగా సాధనను ప్రతి ఒక్కరూ




తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# పెద్దపల్లి జిల్లా బొంపల్లి గ్రామంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నిర్వహణ





-ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 18 ( తెలంగాణ పత్రిక )

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా చేస్తున్న సర్వేలో భాగంగా బొంపల్లి గ్రామంలో గణాంక శాఖ ఆధ్వర్యంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేను గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు. జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే బొంపల్లి లో సర్వే చేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలను,గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన,అనంతరం మొబైల్ ట్యాబ్ ద్వారా గ్రామంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని తెలిపారు.తొలి విడతలో కుటుంబ యజమాని పేరు,సభ్యులు వారి విద్యా అర్హతల గురించి,చదువు మానేసిన, ఉన్నత చదువులు, వృత్తివిద్య కోర్సులు, ఉద్యోగం, స్వయం ఉపాధి,వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో, ఎన్ని గంటలు పని చేశారో, ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలు ఆన్లైన్ ఆర్డర్స్ ,ప్లాట్ఫారం వర్కర్స్, గిగ్గ వర్కర్స్ జొమాటో, స్విగ్గి , రాపిడో ,ఓలా , ఉబర్ వంటి ఆన్లైన్ ఆర్డర్స్ లోపనిచేసేటువంటి వ్యక్తుల యొక్క విషయాలను నమోదు చేసుకుంటామని కేంద్ర గణాక శాఖ నిర్వహిస్తున్న సర్వేలు నిరంతర ప్రక్రియ , కావున ప్రజలు అందరూ గణాంక శాఖ అధికారులకు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొంపల్లి గ్రామ సర్పంచ్ దాడి మౌనిక సంపత్ యాదవ్ ఉప సర్పంచ్ పంబాల రాజు వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్ కదారి కనక లక్ష్మి గ్రామ ఏఎన్ఎం నగూరి రాజేశ్వరి ఆశ వర్కర్ సంటి లలిత గ్రామపంచాయతీ సిబ్బంది సంటి శ్రీకాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# అభయ యాప్ ఫేజ్-3తో ప్రయాణికుల భద్రతకు మరింత భరోసా

-100 ఆటోలకు QR కోడ్‌లు, డ్రైవర్లకు ప్రమాద భీమా పత్రాల పంపిణీ

-ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించొద్దు: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 18, తెలంగాణ పత్రిక

ప్రయాణికుల భద్రతకు మరింత భరోసా కల్పించే లక్ష్యంతో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న అభయ యాప్ (వీ ~ఖూ ×ూ ~ూఖీజు) ఫేజ్-3 కార్యక్రమం గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా 100 ఆటోలకు అభయ QR కోడ్‌లను అనుసంధానం చేసి, ఆటో డ్రైవర్లకు ప్రమాద భీమా పత్రాలను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.. అభయ యాప్ ద్వారా ప్రయాణికులకు సురక్షిత ప్రయాణంపై నమ్మకం కల్పించడంతో పాటు ఆటో డ్రైవర్ల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఆటోలో ప్రయాణించే ప్రతి ప్రయాణికుడు తాను సురక్షితంగా ప్రయాణిస్తున్నాననే భావన కలిగేలా డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అభయ యాప్ ద్వారా ఆటోకు అనుసంధానం చేసిన QR కోడ్‌ను స్కాన్ చేస్తే డ్రైవర్ ఫోటో, ఫోన్ నంబర్, వాహన వివరాలు ప్రయాణికులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఎమర్జెన్సీ కాల్ లేదా ఫిర్యాదు చేస్తే వాహనం లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరి, సమీప పోలీసులు వెంటనే స్పందించే అవకాశం ఉంటుందని వివరించారు.మహిళలు, ప్రయాణికులు ఆటో ఎక్కే ముందు తప్పనిసరిగా QR కోడ్ స్కాన్ చేసుకోవాలని సూచించారు. ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, అసభ్య ప్రవర్తన, హిట్ అండ్ రన్ ఘటనలు, ఆటోలో మరిచిపోయిన వస్తువులపై కూడా అభయ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని ఎస్పీ సూచించారు. రోడ్డు భద్రతకు ప్రాధాన్యతనిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.ఆటో




డ్రైవర్ల సంక్షేమం కోసం అభయ యాప్ ద్వారా తక్కువ ప్రీమియంతో ప్రమాద భీమా సౌకర్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. రూ.50 చెల్లింపుతో ప్రమాదవశాత్తు మరణానికి రూ.లక్ష వరకు భీమా అందించే విధంగా సంస్థతో అనుసంధానం చేసినట్లు, ప్రతి సంవత్సరం భీమాను పునరుద్ధరించుకోవాలని సూచించారు. ఈ భీమా ద్వారా ఆటో డ్రైవర్లు, వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్య కమంలో ఆర్ఐ సురేష్, ఆర్ఎస్ఐ శ్రీనివాస్, ఎస్ఐలు శ్రీనివాస్, అభిచరణ్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# జర్మనీలో ఫిజియోథెరపిస్ట్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

-జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 18 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలోని రిజిస్టర్డ్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ అయిన తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టావీజూవీ) ద్వారా జర్మనీలో ఫిజియోథెరపిస్ట్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు గుర్తింపు పొందిన సంస్థ నుండి డిప్లొమా ఇన్ ఫిజియోథెరపీ (ఖూ) బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ (దీూ) మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపీ (వీూ) విద్యార్హత కలిగి ఉండాలని, అలాగే రిజిస్ట్రేషన్ తర్వాత ఇటీవలి కనీసం రెండు సంవత్సరాల వృత్తిపరమైన అనుభవం ఉండాలని, అభ్యర్థుల వయస్సు 43 ఏళ్ల లోపు ఉండాలని, దీ2 స్థాయి జర్మన్ భాషా ధృవీకరణ తప్పనిసరి అని, టామ్ కామ్ ద్వారా ~1 స్థాయి నుండి జర్మన్ భాషా శిక్షణ అందించబడుతుందని,?ఎంపికైన అభ్యర్థులకు సంవత్సరానికి 25-30 రోజుల వార్షిక సెలవులు, జర్మన్ లైసెన్స్ పొందడానికి ముందు నెలకు సుమారు రూ. 2,74,000 - 3,17,000 లైసెన్స్ పొందిన తర్వాత నెలకు సుమారు రూపాయలు 3,35,000 నుండి 3,80,000 వరకు వేతనం అందుతుందని, అలాగే యజమాని చెల్లించే పూర్తి ఆరోగ్య భీమా సదుపాయం కల్పించబడుతుందని, జర్మన్ భాషా శిక్షణ, పూర్తి పత్రాల తయారీ ప్రక్రియ, వీసా సహాయం వంటి సదుపాయాలను టామ్ కామ్ సంస్థ అందిస్తుందని ,?ఆసక్తి గల అభ్యర్థులు తమ వివరాలను ~శీఎఖశీఎస్త్రశ్రీశీఝశ్రీఏస్త్రఝఱశ్రీ.ఛిశీఎ మెయిల్ ఐడికి పంపాలని, జూన్ 30వ తేదీలోపు దరఖాస్తులు పూర్తి చేయాలని, మరిన్ని వివరాల కోసం 9440049645, 9440052081,9440051763, 9440052592 నంబర్లలో సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## క్యాన్సర్ బాధితురాలు లతకు తూడి లచ్చన్న ఆర్థిక సాయం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 18, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి లత గత కొంతకాలంగా క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆమె పరిస్థితిని తెలుసుకున్న ప్రముఖ సామాజికవేత్త తూడి లచ్చన్న మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి అండగా నిలిచారు.గురువారం లత నివాసానికి చేరుకున్న తూడి లచ్చన్న, తన వంతు సహాయంగా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం లత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా తూడి లచ్చన్న మాట్లాడుతూ.. “పత్రికలు, సామాజిక మాధ్యమాలు, ప్రజా ప్రతినిధుల ద్వారా లత ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నాను. కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత. నిరుపేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో నా వంతు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నాను. సమాజంలో ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి” అని కోరారు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య-మహేష్, ఉపసర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య, వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొని తూడి లచ్చన్న చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.

# ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాసరావుకు పదోన్నతి



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 18.

పినపాక ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావుకు ఎంపీడీవోగా పదోన్నతి లభించింది. పది సంవత్సరాలకు పైగా పినపాక మండలంలో సేవలందించిన ఆయన క్రమశిక్షణ, పనితీరు, ప్రజల పట్ల సానుకూల వైఖరితో మంచి అధికారిగా గుర్తింపు పొందారు. ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్న సమయంలోనూ అదనపు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పరిపాలనా వ్యవహారాలను ముందుకు నడిపించారు. మండలశీలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషించారు. పదోన్నతి పొందిన శ్రీనివాసరావుకు సహోద్యోగులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు అభినందనలు తెలియజేస్తూ ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోవాలి

-జిల్లా బిసి అభివృద్ధి అధికారి జె. రంగారెడ్డి

పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 18 ( తెలంగాణ పత్రిక )

?పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 9వ, 10వ తరగతి బీసీ విద్యార్థుల కోసం 2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రీ, మెట్రిక్ ఉపకార వేతనాలను ప్రభుత్వం రుపాయలు 4,000/- గా నిర్ణయించిందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జె. రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.?ఈ ఉపకార వేతనాలకు సంబంధించి ఫ్రెష్ , రెన్యువల్ విద్యార్థులు ముందుగా ఎన్ఎస్‌పి ఓటిఆర్ ద్వారా ఆధార్ నంబర్‌తో రిజిస్టర్ చేసుకుని 14 అంకెల నంబర్‌ను పొందాలని, www.telanganaepass.cgg.gov.ఱఅ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలతో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల్లోని 9వ, 10వ తరగతి బీసీ విద్యార్థుల (ఫ్రెష్ , రెన్యువల్) వివరాలను ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో సరిచూసి నమోదు చేయాలని, సంబంధిత దరఖాస్తుల హార్డ్ కాపీలను జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయంలో సమర్పించాలని? జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కామారెడ్డి జిల్లా డిటిఓ కిఉపాధ్యాయ మాసపత్రికను అందజేస్తున్న జిల్లా బాధ్యులు



కామారెడ్డి, జూన్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా డిటిఓ ని కలసి తక్షణమే పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటినీ పరిష్కరించాలని ఈ హెచ్ ఎస్ పై ఉన్న సందేహాలను అడిగి తెలుసుకోవడం జరిగింది వారు స్పందించి మా వైపు నుండి ఎలాంటి బిల్లులు పెండింగ్లో ఉంచడం లేదని ప్రభుత్వం నుండి క్లియరెన్స్ రాగానే బిల్లులన్నీ క్లియర్ చేస్తున్నామని వారు వివరించారు.

## వర్షాల కోసం గ్రామ దేవతలకి జలాభిషేకం

-గ్రామ దేవతల ఆశీర్వాదంతో సుభిక్షంగా ఉండాలని పూజలు

నంగునూరు, జూన్ 18(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామ దేవతలకు జలాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో గ్రామదేవతలకు ప్రత్యేక అభిషేకాలు చేశారు. గ్రామ మహిళలు భక్తి శ్రద్ధలతో బిందెలతో నీటిని తెచ్చి గ్రామ చావిడి వద్ద వర్షాలు కురవాలని ప్రార్థిస్తూ బతుకమ్మ ఆడారు. అనంతరం బిందెల్లోని నీటితో ఊరేగింపుగా గ్రామ దేవతల గుళ్ళకు వెళ్ళి దేవతలకు జలాభిషేకాలు నిర్వహించారు. ప్రకృతి కరుణించి సమృద్ధిగా వానలు కురిసి పంటలు బాగా పండాలని పూజలు చేశారు. గ్రామ ప్రజలు, మహి ఐక్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బల్ద మల్లేశం మాట్లాడుతూ... వర్షాల కోసం గ్రామస్థులంతా భక్తి శ్రద్ధలతో గ్రామ దేవతలను ప్రార్థించడం ఆనందంగా ఉందన్నారు. ఎండల తీవ్రత తగ్గి, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులందరికీ మంచి పంటలు రావాలని గ్రామ దేవతలను ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామంలో పంటలు బాగా పండితేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ప్రకృతి పట్ల గౌరవంతో ఉండాలని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, రైతులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఈసెట్ - 2026 కౌన్సెలింగ్



నంగునూరు, జూన్ 18(తెలంగాణ పత్రిక):

రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఈసెట్ – 2026 ప్రవేశాల కౌన్సెలింగ్ స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ లో కొనసాగుతోంది. పాలిటెక్నిక్ డిప్లొమా చదివిన విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను అభ్యసించడానికి వీలుగా, ఈసెట్ – 2026 ప్రవేశ పరీక్షను ఈ సంవత్సరం మే నెల 15వ తేదినాడు నిర్వహించారు. ఈసెట్ – 2026 లో ఉత్తీర్ణులయిన విద్యార్థులు నేరుగా ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశం పొందేందుకు నిర్వహించే ఈ కౌన్సెలింగ్ బుధవారం ప్రారంభమైందని సిద్దిపేట జిల్లా రాజగోపాల్ పేట పాలిటెక్నిక్ కళాశాల ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ తెలిపారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ ఈ నెల 19వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలియజేశారు. స్లాట్ విధానంలో నిర్వహించే ఈ కౌన్సెలింగ్ లో ప్రతి రోజూ 16 స్లాట్స్ ఉంటాయని చెప్పారు. ప్రతి స్లాట్లో 15 మంది విద్యార్థులకు చెందిన వివిధ రకాల పత్రాల పరిశీలన చేస్తారని తెలిపారు. వెబ్ ఆప్షన్స్ కు సంబంధించిన సూచనలూ ఇస్తారని కళాశాల ప్రధానాచార్యుడు తెలియజేశారు. పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తిచేసి ఈసెట్ - 2026లో ఉత్తీర్ణులయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ విద్యాసంవత్సరం నుండి రాజగోపాల్ పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ తో పాటు, హుస్నాబాద్ లోని శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసెట్ కౌన్సిలింగ్ జరుగుతోందని తెలియజేశారు. ఇప్పటి వరకు కౌన్సెలింగ్ కోసం 353 మంది స్లాట్ బుక్ చేసుకోగా 344 మంది విద్యార్థులు తమ ధ్రువపత్రాలను పరిశీలన చేయించుకున్నారని సహాయకేంద్రం సమన్వయకర్త, ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి శ్రీ అభినవ్ ఆధ్వర్యంలో జరిగిన ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియలో సయ్యద్ షహబాజ్, రాజు, రామకృష్ణ, పాతూరి శ్రీనివాస రెడ్డి, మధుబాబు, రాజమౌళి, విజయ కుమార్, సంతోష్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థిలో ప్రాథమిక నైపుణ్యాల సాధన లక్ష్యంగా పనిచేయాలి

-ఎఫ్ఎల్ఎన్ "తొలిమెట్టు" కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
-ప్రతి కాంప్లెక్స్, ప్రతి పాఠశాలకు లక్ష్యాలు నిర్దేశించాలి
-ఉపాధ్యాయులు బృందంగా పనిచేసి గత ఏడాదికంటే మెరుగైన ఫలితాలు సాధించాలి
-కాంప్లెక్స్ హెచ్ఎంలతో విద్యాశాఖ పనితీరుపై మీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





పెద్దపల్లి,ప్రతినిధి జూన్ 18 ( తెలంగాణ పత్రిక )

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి చదవడం, రాయడం, ప్రాథమిక గణితంలో కనీస నైపుణ్యాలను సాధించేలా లక్ష్యబద్ధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో విద్యాశాఖ కాంప్లెక్స్ హెచ్ఎంలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విద్యా కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, నూతన విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులకు తగిన శిక్షణ అందించి, ఎఫ్ఎల్ఎన్ "తొలిమెట్టు" కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పిల్లల్లో ప్రాథమిక నైపుణ్యాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి ప్రతి కాంప్లెక్స్ స్థాయిలో లక్ష్యాలు నిర్దేశించుకోవాలని, ఆయా కాంప్లెక్స్‌ల పరిధిలోని ప్రతి పాఠశాలకు ప్రత్యేక లక్ష్యాలు నిర్ణయించి వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో ఎదురయ్యే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు అందరూ ఒక బృందంగా పనిచేసి ప్రాథమిక నైపుణ్యాల సాధన లక్ష్యాన్ని చేరుకోవాలని, విద్యా సంవత్సరం మొత్తం ఇదే ఉత్సాహాన్ని కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. గత ఏడాది జిల్లాకు మంచి ఫలితాలు వచ్చాయని, ఈ విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల విద్యాభివృద్ధిని ఉపాధ్యాయులు తమ బాధ్యతగా స్వీకరించాలని, పాఠశాలల్లో ఎదురయ్యే ఏ సమస్యనైనా ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని తెలిపారు. అవసరమైతే కాంప్లెక్స్ స్థాయిలో వర్క్ అడ్జస్ట్మెంట్ చేసుకుని, ఆ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద, అకడమిక్ అధికారి పి.ఎం. షేక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై వేధింపులకు పాల్పడ్డ తండ్రికి 04 సం. జైలు శిక్ష

-నిందుతులకు శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 18, తెలంగాణ పత్రిక

జిల్లాలో ఓ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందుతుడైన తండ్రికి 04 సం.జైలు శిక్ష,రు. 2000/- జరిమానా విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాధికా జైస్వాల్ గురువారం రోజున తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.జిల్లా పరిధిలోని ఓ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మైనర్ బాలికపై తండ్రి లైగింక వేదింపులకు గురి చేయగా బాధితురాలి తల్లి ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసి అప్పటి దర్యాప్తు అధికారి దర్యాప్తు అనంతరం నిందితుడిని రిమాండ్ కి తరలించి, కోర్టులో చార్జిషీట్ ఫైల్ చెయడం జరిగింది. కోర్టు విచారణలో భాగంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్,కోర్ట్ మానిటరింగ్ కానిస్టేబుళ్ నవీన్, పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 08 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజనీకాంత్ వాదించగా సాక్షులను పరిశీలించిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడికి వా4 సంవత్సరాలు జైలు శిక్ష , 2000/-జరిమాన విధించారు.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని, శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు.పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ సమన్వయంతో వ్యూహాత్మకంగా న్యాయ విచారణ, న్యాయ నిరూపణ నిర్వహించి నిందితులకు తప్పనిసరిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఈకేసులో పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అధికారు లను, పిపిలను, కోర్ట్ కానిస్టేబుళ్లను, కోర్టు మానిట రింగ్ అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

-ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా నెహ్రూ నగర్ పాఠశాలలో వేడుకలు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 18, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ, ఒకటవ తరగతిలో నూతనంగా ప్రవేశం పొందిన 30 మంది విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజనం, ఆంగ్ల మాధ్యమం, ప్రీ ప్రైమరీ తరగతులు వంటి సౌకర్యాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి పాసికంటి సతీష్ కుమార్, మండల విద్యాధికారి దూస రఘుపతి, ఎస్సీ హెచ్ఎం లకావత్ మోతిలాల్, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం నాగుల భాగ్యరేఖ, స్థానిక కౌన్సిలర్ దూడం రజని శ్రీనివాస్, స్కూల్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్‌పర్సన్ అరుకాల లావణ్య, వైస్ చైర్‌పర్సన్ బొజ్జ సత్యనారాయణ, ఉపాధ్యాయులు నందిని, లావణ్య, కరుణ, బూట్ల మోహన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణలో బీసీ సంఘాలు భాగస్వాములు కావాలి: పొలాస నరేందర్

-అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా భరోసా కల్పించాలి



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 18, తెలంగాణ పత్రిక

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్ – స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ పారదర్శకంగా, పటిష్టంగా జరిగేలా బీసీ సంఘాలు భాగస్వాములు కావాలని బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జి పొలాస నరేందర్ పిలుపునిచ్చారు. అర్హత కలిగిన ఓటర్ల పేర్లు మాత్రమే ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లను తొలగించే లక్ష్యంతో చేపడుతున్న సర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన జరగాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో జూన్ 25 నుంచి జూలై 24 వర కు నిర్వహించనున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా బూత్ లెవల్ అధికా రులు ఇంటిం టికీ వెళ్లి వివరాల సేకరణ చేపట్టను న్నారని తెలిపారు. ఈ ప్రక్రియను సమర్థ వంతంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం చర్యలు చేపట్టిందన్నారు. సర్ ప్రక్రియలో పారదర్శకత, సంపూర్ణత కోసం అన్ని పోలింగ్ బూత్‌లలో ప్రభుత్వ పరంగా బూత్ లెవల్ అధికారులు, రాజకీయ పార్టీల తరఫున బూత్ లెవల్ ఏజెంట్ల నియామకానికి ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా బీసీ సాధికారిత సంఘాల నాయకులు, సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సహకరించాలని నరేందర్ కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, ప్రతి పౌరుడి చేతిలో ఉన్న వజ్రాయుధం లాంటిదని అన్నారు. ఓటు హక్కు ద్వారా ప్రజలు తమ పాలకులను ఎన్నుకుంటారని, ఈ హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రక్రియ పారదర్శకంగా జరిగితే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని, యువతలో ఓటు హక్కు విలువపై అవగాహన పెంచాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు లభించేలా బీసీ సాధికారిత సంఘాలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పెన్షన్ లబ్ధిదారులకు 22వ తేదీలోపు లైవ్ అథెంటికేషన్ తప్పనిసరి: ఎంపీడీఓ సంకీర్త్



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 18.

పినపాక మండలంలో చేయూత పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులు ఈ నెల 22వ తేదీలోపు తప్పనిసరిగా లైవ్ అథెంటికేషన్ పూర్తి చేయాలని ఎంపీడీవో సంకీర్త్ సూచించారు. గడువులోపు ప్రక్రియ పూర్తి చేయని వారి పెన్షన్ నిలిచిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. లబ్ధిదారులు వెంటనే తమ గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి లైవ్ అథెంటికేషన్ పూర్తి చేసుకోవాలని కోరారు. పెన్షన్ కొనసాగాలంటే ఈ ప్రక్రియ తప్పనిసరి అని తెలిపారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వార్డుల్లో యోగా అవగాహన కార్యక్రమాలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 18, తెలంగాణ పత్రిక

అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని స్థానిక వార్డుల్లో యోగా ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.సిరిసిల్ల యునాని డిస్పెన్సరీ ఆధ్వర్యంలో డాక్టర్ నసీం మేడం, డీపీఎం తిరుపతి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు, స్థానిక కౌన్సిలర్లను కూడా భాగస్వాములుగా చేశారు.ఈ సందర్భంగా యోగా శిక్షకులు బి. శ్రీనివాస్, టి. స్వప్న మాట్లాడుతూ.. "ఆరోగ్యమే






మహాభాగ్యం. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగా చేయడం అలవాటుగా చేసుకోవాలి. యోగా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది" అని తెలిపారు.ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని వారు సూచించారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సమిష్టి కృషితోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యం

-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.
-ఐఎంఏ జగిత్యాల ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ 3కే రన్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 18

మాదకద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును, సమాజ శ్రేయస్సును తీవ్రంగా దెబ్బతీస్తున్న నేపథ్యంలో వాటి నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్న యాంటీ డ్రగ్స్ 3కే రన్ పోస్టర్‌ను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మాదక



ద్రవ్యాల నిర్మూలన అనేది ఒక్క శాఖ లేదా సంస్థ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని అన్ని వర్గాల సమిష్టి కృషితోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశమని, ఈ దిశగా ఐఎంఏ జగిత్యాల చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు, ముఖ్యంగా యువత పెద్ద సంఖ్యలో యాంటీ డ్రగ్స్ 3కే రన్‌లో పాల్గొని మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.లైవ్ స్ట్రాంగ్ స్టే ఫ్రీ సే నో టు డ్రగ్స్ అనే నినాదంతో నిర్వహించనున్న ఈ యాంటీ డ్రగ్స్ 3కే రన్ యువతలో ఆరోగ్యకర జీవనశైలిపై చైతన్యం కల్పించడంతో పాటు మాదకద్ర వ్యాల దుష్పరిణామాలపై విస్తృత అవగాహన పెంపొందించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ జగిత్యాల అధ్యక్షులు డా. గుడూరి హేమంత్, కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా. కోటగిరి సుధీర్ కుమార్, డా. గడ్డం వేణుగోపాల్ రెడ్డి,చింత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిపై

-కామారెడ్డిజిల్లా కలెక్టర్ సమీక్ష

కామారెడ్డి ,జూన్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్లో నీ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల అమలు స్థితిని కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చేపడుతున్న మరమ్మతు పనులు, స్వయం సహాయక సంఘాల ఫెడరేషన్ భవనాల నిర్మాణం, పాఠశాల మరుగుదొడ్ల నిర్వహణ, ఆహార ధాన్యాల నిల్వ గిడ్డంగి భవనాల నిర్మాణ పురోగతి, అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు, గ్రామ పంచాయతీ




భవనాల నిర్మాణ పనులపై శాఖల వారీగా సమీక్షించారు. అలాగే జిల్లా ఖనిజ ఫౌండేషన్ ట్రస్ట్ , ప్రత్యేక అభివృద్ధి నిధి , కమ్యూనిటీ బెనిఫిట్ ఫండ్ కింద చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలించి, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , ఉప ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణం , మరమ్మతు పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, పనులను వేగవంతం చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు పనులలో నిర్లక్ష్యం వహించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసు నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

మంగపేట,జూన్,18(తెలంగాణ పత్రిక)

మంగపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కమలాపురం గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి పోక్సో కేసులో ములుగు జిల్లా ప్రధాన సెషన్స్ మరియు ప్రత్యేక న్యాయస్థానం 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ. 22,000 జరిమానా విధిస్తూ సంచలన తీర్పు వెలువరించింది.గత 2023 సంవత్సరంలో కమలాపురం గ్రామానికి చెందిన కన్నెబోయిన సమ్మయ్య (35, తండ్రి: వీరయ్య, వృత్తి: దినసరి కూలి) అనే వ్యక్తిపై మంగపేట పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 35/2023 కింద బాలల లైంగిక నేరాల నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదైంది. నాటి ఏటూరునాగారం అదనపు పోలీస్ సూపరింటెండెంట్ (ఏఎస్పీ), ఐపీఎస్ అధికారి సిరిసెట్టి సంకీర్త్ నేతృత్వంలో ఈ కేసుపై లోతుగా దర్యాప్తు జరిపి,




పక్కా ఆధారాలతో న్యాయస్థానంలో దోషపత్రాన్ని దాఖలు చేశారు. ఈ కేసును సమగ్రంగా విచారించిన ములుగు జిల్లా ప్రధాన సెషన్స్ మరియు ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎస్.వి.పి. సూర్యచంద్రకల, నిందితుడిపై నేరం పూర్తిగా రుజువు కావడంతో 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 22,000 జరిమానా విధిస్తూ ఈరోజు తుది తీర్పును ప్రకటించారు.ఈ కేసులో ప్రభుత్వ ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. రాంసింగ్ బాధితురాలి తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించారు. నిందితుడికి తగిన శిక్ష పడేలా చేయడంలో ప్రస్తుత ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్, ఏటూరునాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, మంగపేట సబ్ ఇన్స్పెక్టర్ టి.వి.ఆర్. సూరిల పర్యవేక్షణలో కోర్టు లైజనింగ్ అధికారి నాగరాజు, కోర్టు డ్యూటీ అధికారులు మౌనిక, మంగీలాల్‌లు సాక్ష్యాధారాలను సకాలంలో న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టి కీలక పాత్ర పోషించారు. బాధితురాలికి త్వరితగతిన న్యాయం జరిగేలా శ్రమించిన మంగపేట పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ బృందాన్ని జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

# గ్రామాలాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట






-విట్టోలి గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ముధోల్:18జూన్(తెలంగాణ పత్రిక)

గ్రామాలాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. గురువారం మండలంలోని విట్టోలి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై సర్పంచ్ కాలేవార్ రుచిత దిగంబర్ చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామ ప్రజల పరిపాలన, సౌకర్యార్థం, పరిపాలన సేవలు మరింత పెంచేందుకు నూతన భవనాలు ప్రారంభిస్తు ఒదన్నారు. అనంతరం పేదల సహకారం కోసం ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నూతన గ్రామపంచాయతీ ప్రారంభోత్సవం కావడంతో ఎమ్మెల్యే రామారావు పటేల్ సర్పంచ్ రుచిత- దిగంబర్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవ కుమార్, ఎంపీవో భోగ శివకుమార్, పంచాయతీ కార్యదర్శి రాజు, తరోడ మాజీ సర్పంచ్ శ్వేత రవి కిరణ్ గౌడ్ తో పాటు వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అభయుడి ఆలయ నూతన చైర్మెన్ గా ప్రమాణ స్వీకారం

- నూతన చైర్మన్ చింతల మనోహర్ రెడ్డి
- పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



ఊర్కొండ జూన్ 18 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేట గ్రామ శివారులో గల శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయ నూతన చైర్మెన్ గా చింతల మనోహర్ రెడ్డి గురువారం రోజు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు. ఊర్కొండ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి సూచన మేరకు ఊర్కొండ గెట్ వద్ద అన్ని గ్రామాల నాయకులు కలిసి ఎమ్మెల్యే కు స్వాగతం పలికి ఊర్కొండ గెట్ నుండి అధిక సంఖ్యలో బైక్ ర్యాలీగా ఆలయానికి చేరుకున్నారు.ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, అధికారులు మరియు నాయకులు కలిసి పూర్ణ కుంబంతో స్వాగతం పలికారు అలాగే శాలువాతో సత్కరించారు.నూతనంగా ఎంపికైన చైర్మెన్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేతో కలిసి అభయుడిని దర్శించుకున్నారు. తదనంతరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నూతన చైర్మెన్ మరియు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.తమ వంతు ఊర్కొండ మండలం అభివృద్ధికి ఎప్పుడూ ముందుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి అధికాసంక్యలో ప్రజలు నాయకులు కదిలి వచ్చారు.అలాగే భోజన ఏర్పాట్లు కూడా చేయడం జరిగింది. ఊర్కొండలో నూతన గృహ ప్రవేశంలో కూడా ఎమ్మెల్యే పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాల కోసం గ్రామ దేవతలకి జలాభిషేకం

-గ్రామ దేవతల ఆశీర్వాదంతో సుభిక్షంగా ఉండాలని పూజలు

నంగునూరు, జూన్ 18(తెలంగాణ పత్రిక):



సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామ దేవతలకు జలాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో గ్రామదేవతలకు ప్రత్యేక అభిషేకాలు చేశారు. గ్రామ మహిళలు భక్తి శ్రద్ధలతో బిందెలతో నీటిని తెచ్చి గ్రామ చావిడి వద్ద వర్షాలు కురవాలని ప్రార్థిస్తూ బతుకమ్మ ఆడారు. అనంతరం బిందెల్లోని నీటితో ఊరేగింపుగా గ్రామ దేవతల గుళ్ళకు వెళ్ళి దేవతలకు జలాభిషేకాలు నిర్వహించారు. ప్రకృతి కరుణించి సమృద్ధిగా వానలు కురిసి పంటలు బాగా పండాలని పూజలు చేశారు. గ్రామ ప్రజలు, మహిళలు ఐక్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బల్ధ మల్లేశం మాట్లాడుతూ... వర్షాల కోసం గ్రామస్థులంతా భక్తి శ్రద్ధలతో గ్రామ దేవతలను ప్రార్థించడం ఆనందంగా ఉందన్నారు. ఎండల తీవ్రత తగ్గి, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులందరికీ మంచి పంటలు రావాలని గ్రామ దేవతలను ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామంలో పంటలు బాగా పండితేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ప్రకృతి పట్ల గౌరవంతో ఉండాలని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, రైతులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కు పంపిణి



ఊర్కొండ జూన్ 18 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామానికి చెందిన ఆఫ్రిన్ తండ్రి షేక్ మహిబెల్లికి గురువారం షాది ముబారక్ చెక్కును ఊర్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ పాషా ఆధ్వర్యంలో చెక్కును లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. కళ్యాణలక్ష్మి పథకం పేదలకు వరమని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయ నూతన చైర్మన్ చింతల మనోహర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్ బాధిత చిన్నారులను పరామర్శించిన కేటీఆర్, హరీష్ రావు



**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 18, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం కేసీఆర్ నగర్‌లో చోటుచేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటనలో అస్వస్థతకు గురై సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) మరియు తన్నీరు హరీష్ రావు పరామర్శించారు. ఆసుపత్రికి చేరుకున్న కేటీఆర్, హరీష్ రావు చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి చిన్నారులకు అందుతున్న చికిత్స, ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. చిన్నారులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులు, అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన వారు, చిన్నారులు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది అప్రమత్తంగా ఉండి బాధితులకు అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

## కాయితాలకే పరిమితమైన కామారెడ్డిఎడ్యుకేషన్ హబ్

**-ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు నిరుద్యోగులు**

**కామారెడ్డి, జూన్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి ఎడ్యుకేషన్ హబ్ కాగితాలకే పరిమితం అవుతోంది. ఇక్కడికి ఎన్నికల ప్రచారానికి వచ్చే ప్రతి నాయకుడు జిల్లా కేంద్రాన్ని ఎడ్యుకేషన్ హబ్గా మారుస్తామని హామీలు గుప్పించినా అది ఆచరణకు మాత్రం నోచుకోవడం లేదు. ఫలితంగా ఉన్నత చదువుల కోసం విద్యార్థులు ఇతర జిల్లాలకు వెళ్లాల్సి వస్తోంది. జిల్లా కేంద్రంలో అన్ని వసతులుప్రభుత్వ స్థలం అందుబాటులో ఉన్నా ఉన్నత విద్య మాత్రం మిథ్యగానే మిగిలిపోతోంది. ప్రతి ఏటా జిల్లాలోని 20కి పైగా డిగ్రీ కళాశాలల నుంచి 3 వేల మందికి పైగా విద్యార్థులు బయటకు వస్తున్నారు. వీరిలో అత్యధికులు మేనేజ్‌మెంట్, ఐటీ రంగాలవైపు మొగ్గుచూపుతున్నారు. కానీ జిల్లా కేంద్రంలోనే ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు లేకపోవడంతో హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్ బాట పట్టాల్సి వస్తోంది. "డిగ్రీ అయిపోయింది. ఎంసీఏ చేద్దామంటే హైదరాబాద్ వెళ్లాలి. నెలకు రూ.15 వేలు ఖర్చవుతోంది. ఆ భారం మోయలేం" అని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో నగరాలకు వెళ్లి చదువుకునే స్థోమత ఉన్నవారు కొందరైతే, గ్రామీణ ప్రాంతాల్లో పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లల పరిస్థితి దయనీయంగా ఉంది. హాస్టల్ ఫీజు, భోజనం, రవాణా, కళాశాల ఫీజు కలిపి నెలకు రూ.20 వేలకు పైగా ఖర్చవుతుండటంతో చాలామంది మధ్యలోనే చదువుకు స్వస్తి పలుకుతున్నారు. చివరకు రూ.10 వేల జీతానికి ప్రైవేట్ ఉద్యోగాల్లో చేరిపోతున్నారు. ఐటీ, మేనేజ్‌మెంట్ రంగాల్లో లక్షల జీతాల ఉద్యోగాలు ఊరిస్తున్నా, అర్హత లేక వాటికి దూరం కాక తప్పడం లేదు.

## పర్యావరణ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- జిల్లా కలెక్టర్ కె. హైమావతి**



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 18, (తెలంగాణ పత్రిక):**

మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బాధ్యత కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కె హైమవతి సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఎంత దోహదం చేస్తామని, వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని కొండపాక మండలం మర్పడగా తేజోవనం అర్బన్ పార్క్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు, కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్, జిల్లా ఆటశాఖ అధికారి పద్మజరాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపెల్లి చంద్రం మరియు జిల్లా అధికారులతో కలిసి డిజిటల్ తెరపై వీక్షించిన జిల్లా కలెక్టర్ కే. హేమావతి విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలను నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ఎంత దోహదం చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు జిల్లాలో నిర్దేశించిన 20 లక్షల మొక్కలను నాటేందుకు అటవీ శాఖ మరియు ఇతర శాఖల సమన్వయంతో నర్సరీలలో మొక్కలను సిద్ధం చేయడం జరిగిందని వాటిని నాటి సంరక్షించే కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరుగుతుందని అన్నారు. మొక్కలు నాటే ఈ బృహత్తర కార్యక్రమంలో జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు.

# దమ్మపేట చిరు వ్యాపారులకు అభయహస్తం





**-పంచాయతీ స్థలంలో షాపుల నిర్మాణానికి ముగ్గు పోసిన పాలకవర్గం**

**తెలంగాణ పత్రిక, దమ్మపేట, జూన్ 18**

దమ్మపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీకి చెందిన స్థలంలో షాపుల నిర్మాణానికి ఇప్పటికే గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి ఉంది. గురువారం భూమి పూజ నిర్వహించి షాపులు నిర్మాణం చేయుటకు ఇంజనీర్ చే ముగ్గు పోశారు. 9 సం.ల క్రితం వరకు ఇట్టి స్థలంలో సంత నిర్వహించబడేది. ప్రస్తుతం సంత కొట్టులు రాజీవ్ గాంధీ సెంటర్ వైపు మళ్ళడం తో ఖాళీగా ఉన్న ఇట్టి పంచాయతీ ప్రదేశంలో కొత్తగా ఏర్పడిన పంచాయతీ పాలకవర్గం దృష్టి సారించి శుభ్రం చేయించి, షాపులు నిర్మాణం కొరకు గురువారం గ్రామ పెద్దల సమక్షంలో మొత్తం 19 షాపులకు ముగ్గు పోశారు. ఈ సందర్భంగా కార్యదర్శి బండి అనంత్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా దమ్మపేట ప్రధాన రహదారి ఇరువైపుల గల డ్రైనేజీలపై ఆక్రమణ చేసిన వ్యాపారులకు నోటీసులు పంపించి ఖాళీ చేయాలని చెప్పడంతో పూర్తిగా డ్రైనేజీ షాప్ లు నిర్వహిస్తున్న వ్యాపారులు తమకు ప్రత్యామ్నాయ స్థలం కావాలి అని సర్పంచ్ ని కోరినందున 19 షాపులకు లాటరీ ద్వారా లీజు కేటాయింపు మరియు అధికారిక నిబంధనలు తప్పనిసరి తో లీజు వ్యవధి, నెలవారీ అద్దె చెల్లింపులు, మరియు నిర్వహణ నియమాల పై త్వరలో ఎవరైతే పూర్తిగా డ్రైన్ల పై వ్యాపారం చేస్తున్న వారికి ముందుగా అవకాశం అని తెలియజేశారు. జూన్ 20 వ తేదీన దమ్మపేట ప్రధాన రహదారికి ఇరువైపుల డ్రైన్ల ఆక్రమణలను జే. సి.బి తో తొలగిస్తామని చెప్పారు. ఇప్పటికే పలు మార్లు ప్రతీ షాప్ యజమానికి నోటీస్లు ఇచ్చామని, మైక్ పెట్టి ప్రచారం చేశాం అని, ఇక అవకాశం ఇవ్వలేము అని డ్రైన్ పై నుండి రోడ్డు మధ్యలో షాప్ బోర్డు లు కూడా తొలగించాలి అని తెలియజేశాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, గ్రామస్తులు పగడాల రాంబాబు, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, గోపి, ముక్తేశ్వరరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, బత్తుల సాయి, దాసరోజు రామారావు, రామబ్రహ్మం, పందూరి వీరబాబు, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, గట్ల సర్వేశ్వరరావు, శ్రీను, నాగరాజు, నల్లగట్ల సత్యంబాబు, వనమాల సూరిబాబు, ఏలూరి సత్తిబాబు, దేవయ్య, తిరువీధుల శ్రీను, పగడాల గోపి, భాస్కర్, పంచాయతీ సిబ్బంది మహాదేవ సాయి, కాకాని గణేష్, భీమా శ్రీనివాసరావు, కొప్పర్తి సింగ్ తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సీఐటీయూ వినతి





**-జీతాల విడుదలతో పాటు కనీస వేతనాలు, శాశ్వత ఉద్యోగాలపై డిమాండ్**

**మేడ్చల్, జూన్ 18( తెలంగాణ పత్రిక):-**

ఎల్లంపేట్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ మండల కార్యదర్శి ఎం. నరేష్ మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులకు మే నెల జీతాలు ఇప్పటివరకు చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. జూన్ నెలలో పిల్లల పాఠశాల ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంలు తదితర విద్యా ఖర్చులు అధికంగా ఉండటంతో జీతాల ఆలస్యం కార్మిక కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని తెలిపారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, ఢిల్లీ, హర్యానా రాష్ట్రాల తరహాలో కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో మున్సిపల్ కార్మికులకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. సంవత్సరాలుగా కార్మికులకు అందించాల్సిన బట్టలు, సబ్బులు, షాంపూలు, చెప్పులు, బ్లౌజులు, జాడుకట్టలు, షూస్, టార్చ్‌లైట్లు, హెల్మెట్లు తదితర భద్రతా, మౌలిక సదుపాయాలను ఇప్పటికైనా అందించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు రూ.60 లక్షల బీమా పథకాన్ని అమలు చేయాలని, 60 సంవత్సరాలు నిండిన కార్మికులను తొలగించే పరిస్థితి వస్తే వారికి రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. అలాగే వారసులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రానికి స్పందించిన మున్సిపల్ అధికారులు, పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ పరిధిలో ఉన్న సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ స్థాయిలో పరిష్కారం కావాల్సిన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సానుకూల చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ మండల ఉపాధ్యక్షులు డి. నరసింగరావు, మున్సిపల్ కార్మికులు సత్యనారాయణ, నర్సమ్మ, లక్ష్మి, రేణుక, రత్నం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రయాణ సౌకర్యానికి మరో ముందడుగు





**-మెట్‌పల్లి నుంచి వేములవాడకు నూతన బస్ సర్వీస్ ప్రారంభం**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 18, తెలంగాణ పత్రిక**

ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా మరో ముందడుగు పడింది. మెట్‌పల్లి నుంచి వేములవాడ వరకు నూతన బస్ సర్వీస్‌ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ నూతన బస్సు సర్వీస్ మెట్‌పల్లి నుంచి పెద్దగుండు, కొనరావుపేట, ఊటుపల్లి, భూషణ్‌రావుపేట, చింతకుంట, తండ్రియాల ఎక్స్ రోడ్డు, రుద్రంగి, చందుర్తి మీదుగా వేములవాడ వరకు కొనసాగనుంది. ఈ బస్సు సర్వీస్ అందుబాటులోకి రావడంతో ఆయా గ్రామాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మరింత సులభతరం కానుంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, వ్యాపారులతో పాటు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఈ సర్వీస్ ఎంతో ఉపయోగకరంగా మారనుంది. గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడంతో పాటు వేములవాడ ఆధ్యాత్మిక పర్యాటక అభివృద్ధికి కూడా ఈ బస్సు సర్వీస్ దోహదపడుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల అవసరాలను గుర్తించి రవాణా సౌకర్యాల విస్తరణకు చర్యలు తీసుకోవడంపై స్థానికులు అభినందనలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి, జూన్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు చెట్ల పెంపకాన్ని ఉద్యమంలా కొనసాగించాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం వనమహోత్సవం--2026 కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి పట్టణంలోని ఆర్టీఓ కార్యాలయం సమీపంలో ఉన్న నర్సనపల్లి అటవీ సముదాయంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన భవనాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం మొక్కలు నాటి వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని పచ్చదనాన్ని పెంపొందించేందుకు సహకరించాలని కోరారు. అటవీ సంపద సంరక్షణతో పాటు గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షిస్తే సమాజానికి గొప్ప సేవ చేసిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శ్రీ నీరజ్ కుమార్ టిబ్రెవాల్, ఐఎఫ్ఎస్, అటవీ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సార్ గురించి బి ఎల్ ఎ డ బి ఎల్ ఓ ఎంత కీలకమో అవగాహన సదస్సు

**-శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై అవగాహన సమావేశం.**

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం జూన్ 18.





సార్ కార్యక్రమం పై ఎన్యూమరేషన్ ఫామ్ , కావల్సిన సంబంధిత పత్రాల పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. సార్ కార్యక్రమం లో బి.ఎల్.ఏ, బి.ఎల్.ఓ లా పాత్ర ఎంత కీలకమో ప్రజలకు అవగాహన కల్పించడం అంతే కీలకం.రాష్ట్ర నాయకులు మర్రి శశిధర్ రెడ్డి బి.ఎల్.ఏ లు ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ఇంటి ఇంటి సర్వే లో పాల్గొనాలి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి. పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు, నాయకులకు, కార్యకర్తలకు ఇదే సువర్ణ అవకాశం బూత్ లో నీ దొంగ ఓట్లు, డబుల్ ఓట్లు తొలగించి, ఒకే ఇంట్లో ఉన్న ఫ్యామిలీ ఓట్లు అదే బూత్ వచ్చేలా చూడటం అలాగే ఓట్లు లేని కొత్త ఓటర్లకు అవకాశం కల్పించాలని బి.ఎల్.ఏ దిశానిర్దేశం చేసిన.బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్. ఈరోజు చందా నగర్ క్రిస్టల్ గార్డెన్స్ లో నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బి.ఎల్. ఏ లు, నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మర్రి శశిధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు,అజిత్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, మహిళా మోర్చా కార్యదర్శి పద్మ, ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమంత్ నాయక్ , రాష్ట్ర నాయకులు బల్దా అశోక్, కాంచన కృష్ణ, జిల్లా కార్యదర్శి మాణిక్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్,జిల్లా ఇంచార్జి ఆలే భాస్కర్, సార్ ఇంచార్జి చెన్న కేశవ రెడ్డి, వెంకట రమణ మరియు ఇతర నాయకులు కార్యకర్తలు,బి.ఎల్. ఏ లు పాల్గొన్నారు, ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ బి. ఎల్. ఏ లు ప్రతి రోజు బి.ఎల్.ఓ లతో పాటు రోజు ప్రతి ఇంటికి వెళ్ళాలని, ఎన్యూమరేషన్ ఫామ్ లు, బి.ఎల్.ఓ ఇవ్వాల్సిన సంబంధిత పత్రాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి వారి నుండి వివరాలు సేకరించేలా చూడాలన్నారు, మర్రి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ బి.ఎల్. ఏ కు ఆ బూత్ లో ఎన్ని వోట్లు ఉన్నాయి, ఏ వర్గాల వారు ఉన్నారు ఇలా అవగాహన ఉండాలని, అలాగే గేటెడ్ కమ్యూనిటీలలో బూత్ ఏర్పాటు చేయించడానికి, మన యాప్ ద్వారా వివరాలు నింపి ఓటర్లు కు ఫామ్ లు అందజేస్తే చాలా సులువుగా ఉంటుందని తెలియజేశారు, జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల రోజులు ప్రతి బి.ఎల్.ఏ ఇంటి ఇంటి సర్వే లో పాల్గొని రోజు వారిగా వచ్చిన వివరాలను నాయకులకు అందజేయాలని , సీనియర్ నాయకులు, శక్తి కేంద్ర ఇంచార్జులు ,జిల్లా నాయకులు వారి అండగా ఉండాలని సూచించారు, రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ పోటీ చేయాలనుకునే ప్రతి ఒక్కరూ మీ డివిజన్ల లో తిరగాలని, మీకు సార్ సువర్ణ అవకాశమని, ప్రతి రోజులు బి.ఎల్. ఏ నుండి రిపోర్ట్స్ తీసుకుంటు బి.ఎల్. ఏ లకు అండగా ఉండాలన్నారు, బి.ఎల్.ఏ లు లేని బూత్ లలో మన నాయకులు , మన అనుబంధ సంస్థల నాయకులు పర్యటించేలా చూడాలన్నారు, ఇంటి ఇంటి కి తిరగడం వలన ఈ నెల రోజులు ప్రతి ఇంట్లో ఎవరు ఉన్నారు, ఎవరు లేరు అనేది మీకు అర్థం అవుతుందని మనకు ఎలక్షన్స్ లో వారిని గుర్తించడం సులువుగా ఉంటుందన్నారు, బి.ఎల్. ఏ లు ఎవరైతే లేరో వాళ్ళ ఓటు తీయించి, ఉన్న వాళ్ళకు ఓటు హక్కు కల్పించాలని అలాగే డబుల్ ఓట్లు ,దొంగ ఓట్లు తీయించడానికి ఇదే సరైన అవకాశమని, ఒకే ఇంట్లో ఉంటున్న ఫ్యామిలీ వేరే వేరే బూత్ లలో ఉన్న ప్రతి ఓటు అదే బూత్ లో వచ్చేలా చూడాలన్నారు, బి.ఎల్.ఏ ప్రతి రోజు ఇంటి ఇంటి సర్వే అయిపోయిన వెంటనే బి.ఎల్.ఓ లా వద్ద నుండి ఈరోజు ఎంత మంది ఓటర్లు ను కలిశాం ,ఫామ్ 6 ఎన్ని వచ్చాయి,ఫామ్ 7 ఎన్ని వచ్చాయి,ఫామ్ 8 ఏన్ని వచ్చాయి ఇలా వివరాలను సేకరించి నాయకులకు అందజేయాలన్నారు, ఈ సర్వే జరిగే సమయంలో వేరే పార్టీ బి.ఎల్. ఏ లు ఏదైనా సమస్య చేస్తుంటే వెంటనే మీకు దగ్గరలోని నాయకులకు, కార్యకర్తలకు వెంటనే సమాచారం ఇవ్వాలని మీకు ఏ అవసరం ఉన్న, ఏ సమస్య ఉన్న మీకు అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ డివిజన్ నాయకులు, పదాధికారులు, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు, బి.ఎల్. ఏ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెన్నార్ ఇండో ఇంగ్లీష్ స్కూల్ అధిక ఫీజులపై డీఈవోకు వినతిపత్రం

**-తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ.**

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం జూన్ 18



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్ స్వర్ణపురి లోని ఎమ్మెన్నార్ ఇండో ఇంగ్లీష్ స్కూల్ యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు, లేట్ ఫీజులు, ఎక్స్ట్రా కరికులం, స్పెషల్ ఫీజుల పేరుతో నిలువు దోపిడికి పాల్పడుతోందని, యూనిఫామ్, బుక్స్ ను బలవంతంగా అదే స్కూల్ లో అధిక ధరలకు అమ్ముతున్నారని ఆరోపిస్తూ ఏఐఎఫ్డిఎస్ హైదరాబాద్ కమిటీ మరియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పల్లె మురళి ఆధ్వర్యంలో సంబంధిత స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి నేడు రంగారెడ్డి జిల్లా విద్యా అధికారి శ్రీ వెంకటేశ్వర్లు మరియు అసిస్టెంట్ డైరెక్టర్ పూర్ణచంద్రావు ని కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. వినతిపత్రంలో పాఠశాల యాజమాన్యం విద్యార్థులను మానసికంగా వేధించడం, ఫీజు చెల్లించనివారిని విడిగా కూర్చోబెట్టి అవమానించడం, పరీక్షలకు అనుమతించమని బెదిరించడం, నిబంధన లకు విరుద్ధంగా అధిక లేట్ ఫీజులు వసూలు చేయడం వంటి అంశాలను ప్రస్తావించారు. అలాగే యూనిఫామ్, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ ను బహిరంగ మార్కెట్ కంటే అధిక ధరలకు స్కూల్ లోనే కొనాలని బలవంతం చేస్తున్నారని తెలిపారు. వినతిని స్వీకరించిన డీఈవో శ్రీ వెంకటేశ్వర్లు మరియు అసిస్టెంట్ డైరెక్టర్ పూర్ణచంద్రావు విషయాన్ని సీరియస్ గా పరిగణించి, వెంటనే విచారణ జరిపి నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థుల హక్కులు, మానసిక శ్రేయస్సుకు భంగం కలిగితే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి , హైదరాబాద్ కమిటీ సభ్యులు ఈశ్వర్ , జెడి గణేష్ మరియు స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

కామారెడ్డి ,జూన్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



పోలీస్ సిబ్బంది స్టేషన్కు వచ్చేఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించి, సత్వర న్యాయం అందించాలని సూచన.స్టేషన్ రికార్డులు, కేసుల పురోగతిపై కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర సూచించారు. కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌ను గురువారంఆకస్మికంగా సందర్శించారు. ఈ తనిఖీల్లో భాగంగా స్టేషన్ పరిసరాలు, పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ సిబ్బంది పనితీరును ఆయన నిశితంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై రోల్ కాల్ ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, వారు నిర్వహిస్తున్న విధులు, బాధ్యతలపై ఆరా తీశారు.స్టేషన్ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఎస్పీ , ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రతి కేసులోనూ నాణ్యమైన దర్యాప్తు జరగాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశం చారు.జిల్లాలో పెండింగ్ కేసుల పరిష్కారానికి ఒక ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, దాన్ని పక్కాగా అమలు చేయాలని స్పష్టం చేశారు.స్టేషన్‌కు సంబంధించిన అన్ని రికార్డులను నిర్ణీత గడువులోగా సీసీటీఎన్ఎస్ (జఙుచీూ) పోర్టల్ లో నమోదు చేసి, ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను ఆదేశించా

## మైనర్ బాలు డు నడిపిన బైక్ ఢీకొని ఒకరి మృతి



కామారెడ్డి, జూన్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇటీవల పదో తరగతిలో కొడుకు పాసయ్యాడని ఆ తండ్రి సంతోషంలో బైక్ కొనిచ్చాడు. ఈ బైక్తో వేగంగా వెళ్లిన మైనర్ ఒకరి ప్రాణం పోవడానికి కారణమయ్యాడు. ఈ ఘటన కామారెడ్డి పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారంలింగంపేట మండలంలోని మోతె గ్రామానికి చెందిన పులగం వెంకటస్వామి(39) ఓ కంపెనీలో రికవరీ ఏజెంట్గా పని చేస్తున్నాడు. పనిలో భాగంగా బైక్పై కామారెడ్డి నుంచి అశోక్ నగర్ కాలనీ మీదుగా ఇల్చిపూర్ వెళ్తున్నాడు. కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ కాలనీకి చెందిన ఓ బాలుడు ఇల్చిపూర్ వైపు నుంచి కామారెడ్డి వైపు బైక్పై మితిమీరిన వేగంగా వస్తూ ఎదురుగా వస్తున్న వెంకటస్వామి బైక్ను బలంగా ఢీకొన్నాడు. ఈ ఘటనలో వెంకటస్వామి రోడ్డుపై పడిపోయి అక్కడిక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జీజీహెచ్కు తరలించారు. బాలుడు పోలీసుల అదుపులో ఉన్నట్టు సమాచారం. దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ భోనాలు

కొడిమ్యాల మండలం, జూన్ 18,తెలంగాణ పత్రిక.





కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామం బొల్లెం చేరువు (కట్ట కింద ముదిరాజ్ సంఘం )ఆధ్వర్యంలో నిర్వహించిన కులదైవం పెద్దమ్మ తల్లి బోనాల పండగ ఘనంగా జరిగింది . సంవత్సరానికి ఒకసారి నిర్వహించే ఈ అపురూప వేడుకను పురస్కరించుకుని గ్రామ మంతా పండుగ వాతావరణం సంతరించుకుంది. గురువారం ఉదయం నుంచే ముదిరాజ్ కులస్థుల ఇళ్లలో సందడి నెలకొంది. ఆడపడుచులు భక్తి శ్రద్ధలతో నైవేద్యాలు తయారు చేసి, బోనాలను అందంగా అలంకరించారు. డప్పు చప్పుళ్ల నడుమ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాయంత్రం బోనాల ఊరేగింపు సాగింది. వేపాకులు, పసుపు కుంకుమలతో అలంకరించిన బోనాలతో మహిళలు తరలివస్తుంటే పల్లె ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సంఘ సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, ఉచిత భోజన వసతులు

**-కీసరి రమ (వా ర్డ్ మెంబర్) అయ్యవారిపేట,**

వాజేడు తెలంగాణ పత్రిక మే 18



ఎల్ కె జి నుండి పై చదువులు వరకు లక్ష రూపాయల ఫీజులు కట్టి తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారని తెలంగాణ ప్రభుత్వం అవన్నీ దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో నాణ్యమైన ఉచిత విద్యను వినియోగించుకోవాలని కేసరి రమ, (వార్డ్ మెంబర్) అయ్యవారిపేట, కోరారు ప్రభుత్వ బడులలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు, మరియు మధ్యాహ్నం భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, వంటి అన్ని వరుసతులు ,ఉన్నాయి. ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాల నుంచి ఎంతోమంది చదివిన విద్యార్థిని , విద్యార్థులు నేడు డాక్టర్లు, ఇంజనీరింగ్లు, కలెక్టర్లు గా. మన కళ్ళముందునే చాలామంది స్థిరపడ్డారని గుర్తు సేయడం జరిగింది. ప్రైవేటు ఫీజుల కోసం కట్టే లక్షల రూపాయలు, పిల్లల పేరు మీద పొదుపు చేస్తే ఆ యొక్క డబ్బులు పై చదువులకు ఉపయోగపడుతుందని తల్లిదండ్రులకు గుర్తు చేయడం జరిగింది. కావున తల్లిదండ్రులు గమనించి, ప్రభుత్వ ఉపాధ్యాయుల,విద్య వ్యవస్థ పై నమ్మకం ఉంచి పిల్లలను దగ్గరలో ఉన్నాను ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో చేర్పించాలని, మన బడి మన బాధ్యత అనే ఆలోచన చేసి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల చేర్పించి చేస్తున్నారని పిలుపునివ్వటం జరిగింది.

# మెరుగైన వైద్యం అందించాలి

**-పానీ పూరి తిని అస్వస్థతకు గురైన పిల్లలు, పెద్దలు క్షేమం**

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 18, తెలంగాణ పత్రిక

తంగళ్ళపల్లి మండలం మండేపల్లి పరిధిలోని ఇందిరమ్మ కాలనీ లో పానీపూరి తిని చికిత్స పొందుతున్న పిల్లలు, పెద్దలను పరామర్శించిన ప్రభుత్వ విప్?పండ్లు పంపిణీ చేసిన విప్ పానీ పూరి తిని అస్వస్థతకు గురైన పిల్లలు, పెద్దలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లి పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో పానీపూరి తిని దాదాపు 30 మంది పిల్లలు, తొమ్మిది మంది పెద్దలు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు ఈ సందర్భంగా వారిని గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పరామర్శించారు వారందరినీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా వివరాలు సేకరించారు. వీరిలో 8 మంది డిశ్చార్జ్ అయ్యారని వైద్యులు తెలిపారు. మిగతా వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుతం అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని తెలిపారు. స్థానికంగా చికిత్స పొందుతున్న అందరి ఆరోగ్య పరిస్థితిపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారని ఎప్పటికప్పుడు వివరాలు చేరవేస్తున్నామని వెల్లడించారు. ప్రజారోగ్య సంరక్షణకు ప్రజా ప్రభుత్వం పటిష్టచర్యలు తీసుకుంటుందని తెలిపారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అన్ని ఆహారపదార్థాలు విక్రయ దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తామని వివరించారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలందరూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పానీపూరి విక్రయించి పలువురు అస్వస్థతకు కారణమైన నిర్వాహకుడీ పై ఇప్పటికి కేసు నమోదు చేశామని ఆయనపై చర్యలు తీసుకుంటున్నాను స్పష్టం చేశారు. పిల్లలందరూ త్వరగా కోలుకుంటున్నారని త్వరలోనే పాఠశాలలకు తిరిగి వెళ్తారని పేర్కొన్నారు. ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు సిబ్బందిని ప్రభుత్వ విప్ అభినందించారు. జిల్లాలో గత రబీ సీజన్ కంటే ఈ ఏడాది లక్ష మెట్రిక్ టన్నులు ధాన్యం ఎక్కువగా కొనుగోలు చేశామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అనుకూల పరిస్థితులతో జిల్లాలో దాన్యం దిగుబడి గతంలో కంటే చాలా పెరిగిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని వివరించారు. ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పటిష్ట చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో తనిఖీలు జిల్లాలోని అన్ని ఆహార పదార్థాల విక్రయ దుకాణాల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు చేస్తామని అధికారులు తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ అలాగే ఆయా గ్రామాల్లో ఫుడ్ ఇన్స్పెక్టర్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఆహార పదార్థాల విక్రయ దుకాణాల్లో సంయుక్తంగా చేస్తారని ఏమైనా లోపాలు ఉన్న నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో వేడి చేసి చల్లార్చిన నీటిని తాగాలని వేడివేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని సూచించారు. ఇక్కడ వేములవాడ మున్సిపల్ చైర్మెన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీ నాగేంద్రచారి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డాక్టర్లు సంతోష్ కుమార్, కపిల్ , జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పురపాలక కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : మందాపురం నరేష్

**- ఎల్లంపేట్‌లో అధికారులకు వినతిపత్రం అందజేత**

**- వారం రోజుల్లో సమస్యలు తీరుస్తామని అధికారుల హామీ !**

మేడ్చల్, తెలంగాణ పత్రిక:

ఎల్లంపేట్ పురపాలక కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో పురపాలక అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ మండల కార్యదర్శి మందాపురం నరేష్ మాట్లాడుతూ పురపాలక కార్మికులకు మే నెలకు సంబంధించిన జీతాలు ఇప్పటివరకు చెల్లించకపోవడం అత్యంత విచారకర మన్నారు. ముఖ్యంగా జూన్ నెల అనేది విద్యాసంవత్సరం ప్రారంభ సమయం కావడంతో పిల్లల స్కూల్ ఫీజులు, పుస్తకాలు, దుస్తుల కొనుగోళ్లకు కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి కీలక సమయంలో జీతాలు ఆలస్యం చేయడం వల్ల కార్మికుల కుటుంబాలు ఇబ్బందుల పాలవుతున్నాయని మండిపడ్డారు.

**-కార్మికుల ప్రధాన డిమాండ్లు ఇవే :**

పురపాలక కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని నరేష్ డిమాండ్ చేశారు. ఢిల్లీ, హర్యానా రాష్ట్రాల తరహాలోనే ఇక్కడి కార్మికులను కూడా తక్షణమే పర్మనెంట్ చేయాలని, అలాగే కష్టపడి పనిచేసే పురపాలక కార్మికులకు మొదటి ప్రాధాన్యత కింద ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని కోరారు. సంవత్సరాలు గడుస్తున్నా కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం దుర్మార్గమని, వారికి అందాల్సిన దుస్తులు, సబ్బులు, షాంపూలు, చెప్పులు, బ్లౌజులు, జాడుకట్టలు, షూస్, టార్చ్ లైట్లు, హెల్మెట్లు వంటి రక్షణ, మౌలిక సదుపాయాలను వెంటనే అందించాలన్నారు. వీటితో పాటు ప్రతి కార్మికుడికి రూ.60 లక్షల ఇన్సూరెన్స్ స్కీమ్ అమలు చేయాలని, 60 సంవత్సరాలు నిండిన కార్మికులను తొలగిస్తే వారికి రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకవేళ వారసులు ఉంటే, వారికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని స్పష్టం చేశారు.




**-సానుకూలంగా స్పందించిన పురపాలక అధికారులు :**

కార్మికుల నిరసన, వినతిపత్రంపై పురపాలక అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ రోజు లోపే కార్మికులందరికీ వేతనాలు జమ చేస్తామని స్పష్టం చేశారు. అలాగే పురపాలక పరిధిలో ఉన్న స్థానిక సమస్యలను వారం రోజుల్లోగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన విధానపరమైన సమస్యలను ఉన్నతాధికారుల ప్రథమ దృష్టికి తీసుకెళ్ళి, అవి పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని అధికారుల హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్ మండల ఉపాధ్యక్షులు డి.నరసింగరావ్, ఎవ మున్సిపల్ కార్మికులు సత్యనారాయణ, నర్సమ్మ, లక్ష్మి, రేణుక, రత్నం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సౌకర్యం లేని ప్రాంతానికి విద్యుత్ స్తంభాల ఏర్పాటు





తెలంగాణ పత్రిక, దమ్మపేట, జూన్ 18

దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలో గల మల్లారం శివారులో సుమారు 80 కుటుంబాలు పైగా ఆరు సంవత్సరాలుగా కరెంట్ సదుపాయం లేకుండా నివాసం ఉంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దృష్టికి దమ్మపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు పగడాల రాంబాబు, కక్కిరాల రమేష్ తదితర నాయకులు తెలియజేసి గత పది రోజుల క్రితం విద్యుత్ శాఖ ఏఈ సమక్షంలో అక్కడ నివాసం ఉంటున్న వాసులకు ప్రభుత్వం ఒక కిలోమీటర్ పరిధిలో గల నివాసల కు ఎలాంటి చార్జీలు లేకుండా కరెంట్ లైన్ సదుపాయం చేసే అవకాశం కల్పించిందని తెలియజేశారు. ఇచ్చిన హామీ మేరకు గురువారం 20కి పైగా కరెంటు స్తంభాలను ఆ నివాసల మధ్య పాతించారు. ఈ సందర్భంగా నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు మాట్లాడుతూ కరెంట్ లేని ప్రాంతాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షించే విషయం అని, ఇప్పటికే తమ ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇస్తున్న తరుణంలో, విద్యుత్ సౌకర్యం లేని దూర ప్రాంతాలకు కూడా కరెంటు లైన్లు చార్జీలు లేకుండా చేస్తున్న తీరు దేశంలో ఎక్కడ లేదు అన్నారు. చార్జీలు లేకుండా కిలోమీటర్ పరిధిలో గల ప్రాంతాలకు కరెంట్ లైన్ లాగి విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి క్యాబినెట్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రూపా రాంబాబు, చిన్నశెట్టి గోపి, అప్పారావు, మళ్ళా చిన్నా, మణికంఠ తదితరులు ఉన్నారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన ప్రత్యేకాధికారి



ముధోల్:18జూన్(తెలంగాణ పత్రిక)


నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యాలయాన్ని డిఎల్పిఓ, మండల ప్రత్యేక అధికారి బి .లక్ష్మణ్ గురువారం సందర్శించారు. పాఠశాలలు పున:ప్రారంభం కావడంతో పాఠశాలను సందర్శించినట్లు తెలిపారు.వసతి గృహాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. వంటగదిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణ,వసతి గృహాల పరిసరాలను ఆహ్లాదకరంగా ఉంచాలన్నారు. గ్రామంలో తిరుగుతున్న చెత్త వాహనాలను రోజువారీగా వసతి గృహాల వద్దకు తీసుకెళ్లి చెత్తను సేకరించాలని ఈవో అన్వర్ అలీ ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా దోమల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని స్పెషల్ ఆఫీసర్ ఫరత్ బేగం కు తెలియజేశారు. ఈయన వెంట ఎంపీడీవో లవ కుమార్, ఎంపీ ఓ శివ కుమార్, ఈవో అన్వర్ ఆలీ ఉన్నారు.

## నేడు దోమకొండ కోటలో

### సామూహిక అక్షరాభ్యాస మహోత్సవం - 2026

కామారెడ్డి, జూన్ 18,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి జిల్లా గురువా రం దోమకొండ కోటలోదో మకొండ ఫోర్ట్ & గ్రామ అభివృద్ధి ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దోమకొండ ట్రస్ట్ ప్రతిని ధులు ఒక ప్రకటనలో కోరారు. పిల్లలు బాల బాలికలు శుక్రవారం గడికోటకు వచ్చి అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రతినిధులు కోరారు.

## సెస్ చైర్మన్ చిక్కాల రామారావు కుమారుడు అశ్విన్ రావు దశదినకర్మకు హాజరైన కేటీఆర్, హరీష్ రావు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూన్ 18, తెలంగాణ పత్రిక

సిరిసిల్లలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు కుమారుడు, కీర్తిశేషులు చిక్కాల అశ్విన్ రావు దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్), తన్నీరు హరీష్ రావు హాజరై అశ్విన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా అశ్విన్ రావు అకాల మరణం పట్ల వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగరావు, జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, వైస్ చైర్మన్ దార్ల సందీప్, పలువురు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని అశ్విన్ రావుకు నివాళులు అర్పించారు.

## దేవాలయ అభివృద్ధి రూ.25,116ల విరాళం



నంగునూరు, జూన్ 18(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని అభయాం జనేయ స్వామి దేవాలయ పునః ప్రతిష్ఠా మహోత్సవాల కోసం నంగునూరుకు చెందిన మెతుకు పరమేశ్వర్ రెడ్డి రూ.25,116ల విరాళం అందించారు. ఈ మేరకు గురువారం ఈ డబ్బులను మెతుకు పరమేశ్వర్ రెడ్డి తన సోదరుడు మెతుకు రవీందర్ రెడ్డి ద్వారా ఆలయ కమిటీ అధ్యక్షుడు మెతుకు హనుమంతా రెడ్డికి అందించారు. ఆదిరాల సాయినాథ శర్మ, కోల రమేశ్ గౌడ్, చౌడుచర్ల వెంకటరాం రెడ్డి, బూరుగు శ్రీనివాస గౌడ్, చర్ల రజనీకర్ రెడ్డి, పప్పు రాజిరెడ్డి, రేకు వెంకట రెడ్డి, సూదిరెడ్డి(రేకులపల్లి) రాంరెడ్డి, పోల్సాని కృష్ణప్రసాద్, ఇరుకుళ్ల రంజిత్, సిరికొండ కిషన్ తదితరులు పాల్గొన్నారు.